VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
అడ్వకేట్ B.A.LL.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 14-07-2023 సంపుటి : 04 సంచిక : 274 పేజీలు : 8 వెల : రూ 3-00

## సమస్యాత్మక ప్రాంతాలలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్.

రౌడీషీటర్లు, అనుమానస్పద వ్యక్తుల ఇళ్లల్లో దాడులు.



కర్నూలు జూలై 13 విభారె న్యూస్.జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసి నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కర్నూలు నాల్గవ పట్టణ పోలీసులు, 40 మంది స్పెషల్ పార్టీ పోలీసులు బృందాలుగా ఏర్పడి గురువారం తెల్లవారుజామున కర్నూలు,శరీన్ నగర్ లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.10 మంది రౌడీ షీటర్లు, ఇద్దరు ట్రబుల్ మాంగర్స్,3 సస్పెక్టుల ఇళ్ళల్లో తనిఖీలు నిర్వహించారు.చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ఎరుకలి రామాంజనేయులు గారి ఇంటిలో 2 చిన్న కత్తులు స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా సరైన ధృవ పత్రాలు లేని 2 ఆటోలు,6 ద్వి చక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లో కర్నూలు నాల్గవ పట్టణ ఎస్ఐలు పెద్దయ్య నాయుడు, మధుసూదన్ , సునీల్, కర్నూలు తాలూకా ఎస్సై రామయ్య,స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కాలేజీలు బంద్.

- ప్రైవేటు కాలేజీల సంఘం పిలుపు.

ఎమ్మిగనూరు జూలై 13 విభారె న్యూస్.డిగ్రీ కోర్సులకు ప్రభుత్వం ఖరారు చేసిన నూతన ఫీజులపై రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ డిగ్రీ కాలేజీల యాజమాన్యాల సంఘం ఆగ్రహం వ్యక్తం చేస్తుందని, ఫీజులపై విడుదలైన జీవో 22 వెనక్కు తీసుకోవాలని ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్య తాలూకా కమిటీ నాయకులు వేణుగోపాల చారి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన కొత్త ఫీజులకు నిరసనగా శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కాలేజీలు స్వచ్ఛందంగా బంద్ పాటించాలని పిలుపునిచ్చారు.చాలీ చాలని ఫీజులతో కాలేజీలు నడపలేమని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 22 ను కోర్టులో సవాలు చేస్తామని తెలిపారు.ఈ నెల 18 న తాడేపల్లిలోని ఉన్నత విద్యా కమిషన్ ఎదుట నిరసనలు తెలుపుతామన్నారు.

## పట్టణంలోని నాయి బ్రాహ్మణ కాలనీ, నూతన పైప్ లైన్ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ ఎన్.గంగిరెడ్డి.

ఎమ్మిగనూరు టౌన్ జూలై 13 విభారె న్యూస్.పట్టణంలోని నాయి బ్రాహ్మణ కాలనీ యందు రోడ్డు పనులను, శివన్న నగర్ లోని నూతన పైపులైను నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ ఎన్. గంగిరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అమెనిటీస్ సెక్రటరీ లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యాశాఖ అధికారులు, యూనివర్శిటీ వీసీలతో సీఎం జగన్ కీలక సమావేశం



తాడేపల్లి: పాఠశాల విద్య, ఉన్నత విద్యలో కీలక మార్పులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేస్తున్నారు. విద్యాశాఖ అధికారులు, యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్లతో తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సీఎం కీలక సమావేశం చేపట్టారు.ద్వారంగంలో కీలక మార్పులపై సమాలోచనలు చేశారు. బోధనలో, నైపుణ్యాభివృద్ధిలో ఎమర్జింగ్ టెక్నాలజీస్ అనుసంధానంపై సీఎం కీలక దృష్టి సారించారు. ఏఐ, వర్చువల్ రియాల్టీ, అగ్‌మెంటేషన్ రియాల్టీలను బోధనలో వాడుకోవడంపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశానికి స్టేట్ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఛైర్మన్ హేమచంద్రారెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. హేమచంద్రారెడ్డి, స్టేట్ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఛైర్మన్‌రాష్ట్రానికి, విద్యావ్యవస్థకు ,యువకులకు సీఎం వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారుఅంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి విద్యార్థికి ఉన్నత విద్య అందించాలన్నది సీఎం ఆరాటందేశం యావత్తు దృష్టి ఆకర్షించేలా రాష్ట్రంలో విద్యావిధానం అమలు చేయాలని సీఎం ఆదేశించారు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వ్యవస్థను ప్రవేశపెట్టి విద్యార్థులకు అందివ్వాలని సీఎం ఆదేశించారురొటీన్ విద్యావిధానం కాకుండా విద్యార్థుల ఆశలు ఆశయాలకు అనుగుణంగా కరిక్యులమ్ రూపొందించాలని సీఎం ఆదేశించారువీసీలు నాలుగు గ్రూపులుగా విడిపోయి నాలుగు టాపిక్ లపై చర్చించాలని సీఎం ఆదేశించారుచర్చించిన అంశాలు సిఫార్సులపై సాయంత్రం తనకుకు నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారుప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్యావిధానం అమలు చేయాలని సీఎం ఆదేశించారుటెక్నాలజీ ప్రవేశం సహా అంతర్జాతీయ స్థాయి లో పలు అంశాలను కరిక్యులమ్ లో జోడించాలని సీఎం ఆదేశించారువీసీల అంతా కలసి కరిక్యులమ్ సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారుమా ఆలోచనలతో సీఎంకు నివేదిక అందిస్తాంగడచిన నాలుగేళ్లుగా యూనివర్సిటీల్లో ఎక్కడా రాజకీయాలు ఏవీ లేవురాష్ట్రంలో విద్యావిధానం నాణ్యంగా,ఆదర్శంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారుఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పై సీఎం మాకు దిశానిర్దేశం చేశారుఅంతర్జాతీయంగా పరీక్షా విధానం వేరుగా ఉంటుందని తెలిపారుఓపెన్ బుక్ విధానంలో పరీక్షా విధానం అమలును పరిశీలించాలని సీఎం ఆదేశించారు అంతర్జాతీయ స్థాయిలో అమలవుతోన్న ఓపెన్ బుక్ పరీక్షా విధానం అమలు చేయాలని సీఎం ఆదేశించారురానున్న 5 ఏళ్లలో లీడ్ రోల్ విధానం అమలు చేసేలా నూతన విద్యా విధానం అమలు చేయాలని సీఎం ఆదేశించారుయావత్ దేశం మన రాష్ట్రం వైపు చూసేలా నూతన విద్యా విధానం ఉండాలన్నారునేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ లో స్టూడెంట్ కు కావాల్సిన కోర్సులు ,లెర్నింగ్ ఆప్షన్లపై చర్చించాలన్నారుఅంతర్జాతీయ స్థాయిలో పేరొందిన విద్యావిధానం, పరీక్షా విధానంలో సంస్కరణలు అమలు చేయలని సీఎం సూచించారు

## అసైన్డ్ భూములు ఇప్పటికే కాజేశారు

వాటిని క్రమబద్ధీకరించేందుకే చట్టసవరణలు: పట్టాభి

అమరావతి,జూలై 13(: అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ చట్టానికి సవరణలకు సంబంధించి సీఎం జగన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలపై టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. పేదలను భయపెట్టి, ప్రలోభపెట్టి నాలుగన్నరేళ్లలో భూములు కొట్టేసిన వైసీపీ భూబకాసురుల కోసమే జగన్ రెడ్డి అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ చట్టానికి సవరణలు అని అంటున్నారని మండిపడ్డారు. పేదలకు భూములపై హక్కులు కల్పించే నెపంతో తన పార్టీ భూకబ్జా ముఠాలకు న్యాయం చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యమని వ్యాఖ్యలు చేశారు. పేదల ముసుగులో తన స్వలాభంతో పాటు, తన పార్టీ వారు కబ్జా చేసిన భూములను వారిపరం చేయడానికే చట్ట సవరణ (భూముల బదలాయింపు నిరోధక చట్టం-1977) అంటున్నారన్నారు.

## భారత్ లేకపోతే.. భద్రతా మండలి పరిపూర్ణం కాదు: మోదీ




ఢిల్లీ: పేద దేశాల ఎదుగుదలకు భారత్ వేదిక లాంటిదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్ లేకుండా..ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి పరిపూర్ణం కాదని వ్యాఖ్యానించారు. ఫ్రాన్స్ పర్యటనకు బయల్దేరిన ప్రధాని మోదీ.. అంతకుముందు ప్రముఖ ఫ్రెంచ్ డెయిలీ లెస్ ఎకోస్‌తో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ వేదికపై భారత్ పోషిస్తున్న కీలక పాత్రను మరోసారి వివరించారు."అత్యధిక జనాభా, అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగిన భారత్.. ఐరాస భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశం కానప్పుడు ఆ మండలి ప్రపంచం కోసం ఎలా మాట్లాడగలదు?" అని మోదీ ప్రశ్నించారు. ఐరాస భద్రతా మండలి లో ఎలాంటి మార్పులు జరగాలి?ఇందుకోసం తాము ఎలాంటి పాత్ర పోషించాలి అన్నదానిపై భారత్‌తో సహా చాలా దేశాలు స్పష్టంగా ఉన్నాయని తెలిపారు."యోగా అనేది ఇప్పుడు మన నిత్య జీవితంలో భాగమైంది. మా సంప్రదాయ ఔషధమైన ఆయుర్వేదాన్ని ప్రపంచమంతా ఆమోదిస్తోంది. మా నిపుణులు ఎన్నడూ యుద్ధం, అణచివేత వంటి వాటికి పాల్పడలేదు. యోగా, ఆయుర్వేదం, ఆధ్యాత్మికత, శాస్త్రం, గణితం వంటి ప్రజా ఉపయోగకర అంశాలపైనే దృష్టి సారించారు" అని మోదీ ఈ సందర్భంగా తెలిపారు.ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై స్పందిస్తూ.. "ఈ ఉద్రిక్తతలకు ముగింపు పలకడానికి అవసరమైన అన్ని ప్రయత్నాలకు మద్దతిచ్చేందుకు భారత్ సుముఖంగా ఉంది. ఈ విషయాన్ని ఇప్పటికే ఇరు దేశాధినేతలు పుతిన్, జెలెన్‌స్కీకి చాలా సార్లు చెప్పా. ఇది యుద్ధాల యుగం కాదని పునరుద్ఘాటిస్తున్నా. దౌత్యపరమైన చర్యలతో సమస్యకు పరిష్కారం కనుగొనాలని ఆరు దేశాలను కోరుతున్నాం" అని మోదీ మరోసారి స్పష్టం చేశారు. ఈ యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు.. ముఖ్యంగా పేద దేశాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని ప్రధాని అన్నారు. ఇప్పటికే కొవిడ్ మహమ్మారితో కుదేలైన దేశాలు.. ఇప్పుడు ఆహారం, విద్యుత్తు కొరత, ఆహార సంక్షోభం, ఆర్థిక మాంద్యం, ద్రవ్యోల్బణం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయని తెలిపారు. అందుకే ఈ యుద్ధాన్ని ముగించాలని పిలుపునిచ్చారు.

## నన్నేమైనా అంటే సహిస్తా


ప్రజలను అంట ఊరుకునేది లేదు

జగ్గూభాయ్ అంటూ పవన్ హెచ్చరికలు



భీమవరం,జూలై13: అదేపనిగా తనను, తన పెళ్ళి వ్యవహారన్ని విమర్శిస్తున్నా సహిస్తున్నా..కానీ ప్రజల విషయంలో మాత్రం చూస్తూ ఊరుకునేది లేదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. తాడేపల్లిగూడెం జనసేన వీరమహిళలు, నాయకుల సమావేశంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కొంత ఉద్వేగానికి గురయ్యారు. జగన్ పదే పదే పెళ్లాం పెళ్లాం అంటుంటే.. ఆ భాష చూస్తుంటే చిరాకేస్తుందన్నారు. నా పెళ్లాన్ని అంటే పట్టించుకోను.. నా వివాహాలకు సంబంధించి విడాకులు తీసుకున్నా..

# తెలంగాణ పరీక్షా విధానం అస్తవ్యస్థం



విద్యా వ్యవస్థలో చూచిరాతలు,కుంభకోణాలు
సర్వీస్ కమిషన్ నిర్వహణలో ఎన్ని లోపాలో
పేపర్లలో నిత్యం ఇలాంటి వార్తలే చూస్తున్నాం
తెలంగాణ విద్యా విధానం బొత్స షాకింగ్ కామెంట్స్
ట్రిపుల్ ఐటి ఫలితాలు విడుదల చేసిన మంత్రి

విజయవాడ,జూలై13: తెలంగాణ విద్యా వ్యవస్థలో చూచిరాతలు, కుంభకోణాలు రోజూ చూస్తున్నామని ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ఉపాధ్యాయుల బదిలీలు కూడా చేసుకోలేని దుస్థితిలో తెలంగాణ ఉందని విమర్శలు గుప్పించారు. తెలంగాణలో పరీక్షలు జరుగుతున్న విధానంపై మంత్రి బొత్స సత్యనారాయణ షాకింగ్ కామెంట్స్ చేశారు. అక్కడ వ్యవహారాలు రోజూ పేపర్‌లో చూస్తున్నామని వారితో ఎలాంటి పోలిక వద్దంటూ అభిప్రాయపడ్డారు. ఆర్జీయూకేటీ ఆధ్వర్యంలోని 4 ట్రిపుల్ ఐటీలకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను గురువారం విజయవాడలో మంత్రి బొత్స సత్యనారాయణ విడుదల చేశారు. ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ... ఉత్తీర్ణులైన విద్యార్థుల్లో చాలా మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారేనని అన్నారు. అర్హులైన వారికి ఈ నెల 20 నుంచి 25 వరకు కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,400 సీట్లు ఉన్నాయని.. వీటి కోసం 38,355 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని వెల్లడించారు. నూజివీడు, ఆర్కే వ్యాలీ, ఒంగోలు, శ్రీకాకుళంలలో క్యాంపస్‌లు ఉన్నాయి. ఒక్కో క్యాంపస్ లో 1100 సీట్లను భర్తీ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో జరుగున్న ఇంజినీరింగ్ ప్రవేశాలపై మీడియా అడిగిన ప్రశ్నలకు స్పందించిన బొత్స ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అన్ని ప్రవేశాలు పూర్తయిన తర్వాత ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ తేదీలు ప్రకటిస్తామన్నారు. తెలంగాణలో పరీక్షలు నిర్వహణ కూడా సరిగా లేదన్నారు. తెలంగాణ అడ్మిషన్ల సంగతి రోజూ పేపర్లో చూస్తున్నామన్నారు. ఆఫ్టాల్ సర్వీస్ కమిషన్ ఎగ్జామ్స్ ఎలా జరిగాయో చూస్తున్నామంటూ విమర్శలు చేశారు. ఎంత చూచిరాతలు, ఎన్ని స్కామ్‌లు, ఎంతమంది అరెస్టు అయ్యారో తెలుస్తోందన్నారు. తెలంగాణలో ఆగిపోయిన ఉపాధ్యాయుల బదిలీలపై కూడా బొత్స కామెంట్స్ చేశారు. టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్ తెలంగాణ వాళ్లు చేసుకోలేని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. అందుకే ఒక రాష్ట్రంతో ఒక రాష్ట్రాన్ని కంపేర్ చేయొద్దని మీడియాకు సూచించారు. ఎవరి విధానం వారికి ఉంటుందన్నారు. ఎవరి ఆలోచన వారిదన్నారు. ఎవరి లైన్ వాళ్లదని... ఎవరిపైనా కామెంట్స్ చేయడం లేదంటూనే సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, ఇప్పటి ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న విద్యా విదానం దేశంలో చాలా రాష్ట్రాలకు ఆదర్శంగా ఉందన్నారు.

# సంపాదకీయం

శుక్రవారం 14-07-2023

## తెలుగు రాష్ట్రాలను పట్టించుకోని విపక్షం !

జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనుకున్న తెలంగాణ సిఎం కెసిఆర్ ఇప్పుడు ఒంటరి అయ్యాడనే చెప్పాలి. విపక్ష పార్టీలు కూడా కెసిఆర్‌తో కలవాలని కానీ లేదా కలుపుకోవాలని కూడా కోరుకోవడం లేదు. ఈ కోవలో చంద్రబాబు, జగన్ కూడా ఉన్నారు. బిఆర్ఎస్ ఏర్పాటు తరవాత అడపాదడపా మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో మాత్రం కెసిఆర్ కొంత హడావిడి చేశారు. కెసిఆర్ గతంలో కలసి చర్చించిన విపక్ష నేతలంతా ఇప్పుడు కెసిఆర్ వైపు చూడడం లేదు. వారంతా కాంగ్రెస్‌కు దగ్గరవుతున్నారు. అలాగే కెసిఆర్ ను దూరం పెడుతున్నారు. నితీశ్ కుమార్ మళ్లీ తెరపైకి వచ్చారు. సోనియా కూడా చురుకుగా పనిచేయాలనుకుంటున్నారు. ఈ క్రమంలో పాట్నా సమావేశం తరవాత ఇప్పుడు బెంగళూరు వేదికగా విపక్ష పార్టీల భేటీ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కూడా తెలుగు రాష్ట్రాల నుంచి ఎవరికీ పిలుపు లేదు.జగన్, చంద్రబాబు, కెసిఆర్‌లను బిజెపి కోవర్టులుగా మిగతా పార్టీల నేతలు భావిస్తున్నారు. అందుకే బిజెపికి వ్యతిరేక కూటమిలో వీరికి స్థానం దక్కలేదు. ఈ క్రమంలో జాతీయ పార్టీని ఏర్పాటు చేసి జాతీయ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించాలనుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాలకే పరిమితం కాక తప్పడం లేదు. తన నాయకత్వం కోసం దేశమంతా ఎదురుచూస్తోందని తెలంగాణ ప్రజలను నమ్మించే ప్రయత్నాలను గతంలో ముమ్మరం చేశారు. రైతులు, రైతు నాయకుల పేరిట ఆ మధ్య ఉత్తరాదికి చెందిన కొంతమందిని సొంత ఖర్చులతో రప్పించుకొని అతిథి మర్యాదలు చేసి వారంతా తన నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ప్రకటించారు. కాలం చెల్లిన కొందరు నేతలు వచ్చి కెసిఆర్‌ను కలిశారు. ఇప్పుడిదంతా చూస్తుంటే కెసిఆర్ భావి ప్రధాని కాబోతున్నారన్న హడావిడి చేశారు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి శంకర్ సిన్హ్ వాఘేలా లాంటి వారు తెలంగాణకు వచ్చి వెళ్లారు. కర్ణాటకలో కుమారస్వామికి బలం లేదని మొన్నటి ఎన్నికల్లో ప్రజలు తేల్చేశారు. రెండు దశాబ్దాల క్రితం గుజరాత్ ముఖ్యమంత్రిగా కొద్దికాలం పనిచేసిన శంకర్ సిన్హ్ వాఘేలాను ఆ రాష్ట్ర ప్రజలే మరచిపోయి ఉంటారు. ఇలాంటి వారందరినీ పోగేసి జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పా లనుకుంటున్న కేసీఆర్‌ను చూసి బిఆర్ఎస్ నేతలు కెసిఆర్‌ను భావి ప్రధాని అంటూ పొగిడారు. అయితే అది కొంతవరకు బిఆర్ఎస్ బలోపేతం అయ్యేందుకు దోహదపడి ఉండవచ్చు. ఈ క్రమంలో బిహార్ సిఎం నితీశ్ కుమార్ జాతీయ రాజకీయాల్లో తానే చక్రం తిప్పు తానని ప్రకటించి, ఆ బాధ్యతలను భుజాన వేసుకున్నారు. కాంగ్రెస్‌ను కూడా ఒప్పించడంతో ఇప్పుడు దేశంలోని దాదాపు విపక్ష పార్టీలు అన్నీ కాంగ్రెస్ అనుబంధ కోటరీలో చేరాయి. ఈ క్రమంలో కేసీఆర్ నాయకత్వాన్ని అంగీకరించి ,ఆయన నాయక త్వంలో ప్రతిపక్షాలను ఏకం చేయడానికి జరిగిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. తాను జాతీయ రాజకీయా ల్లోకి వెళుతు న్నానని, త్వరలోనే కేంద్రంలో మన ప్రభుత్వం ఏర్పడుతుందని పలుబహిరంగ సభలో కేసీఆర్ చెప్పుకొ చ్చారు. కెసిఆర్ దేశానికి ప్రధానమంత్రి ఎందుకు కాకూడదని బిఆర్ఎస్ నేతలు గట్టిగా నమ్ముతున్నారు. మునుగోడు ఉప ఎన్నికతో ప్రస్తుతానికి కమ్యూని స్టులు దగ్గరయ్యారు. అయితే వారిదీ కంచం,మంచం పొత్తు లాంటిదే. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమంటే.. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా కమ్యూనిస్టులు పూర్తిగా బలహీనపడ్డారు. బెంగాల్లో కూడా ఎక్కడా పెద్దగా ప్రభావం లేదు. ఒకప్పుడు కమ్యూనిస్టులకు పెట్టని కోటగా ఉన్న పశ్చిమబెంగాల్లో ఇప్పుడు ఆ పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ తొమ్మిదేళ్లలో కేసీఆర్‌కు ఎంతో మంది ఆప్తులను, ఉద్యమనేతలను దూరం పెట్టారు. ఇదే క్రమంలో ఇప్పటివరకు తాను దూరం పెట్టిన కమ్యూనిస్టులను మునుగోడు కోసం అక్కున చేర్చుకున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీతో పోల్చితే ప్రతిపక్షాలన్నీ ఆర్థికంగా బలహీనంగా ఉన్నాయి.ఉచిత విద్యుత్, ఉచిత మంచినీరు వంటి నినాదాలతో దేశ ప్రజలు అందరినీ తన వైపు తిప్పుకో గలనని కేసీఆర్ నమ్ముతున్నారు. అందుకే అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అన్న నినాదం లేవనెత్తారు. దేశవ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని తాను చేసిన ప్రకటనకు విశేష స్పందన వచ్చిందని కూడా నమ్ముతున్నారు. మోడీని నియంతం గా విమర్శి స్తున్న కెసిఆర్, బిఆర్ఎస్ నేతలు..కేసీఆర్ అంతకు మించి నియంతలా వ్యవహరించడం గమనించడం లేదని అనలేం. సీబీఐ, ఈడీ వంటి సంస్థలను ప్రయోగించి ప్రత్యర్థులను ప్రధాని మోదీ భయపెడుతున్నారని నిందిస్తున్న కేసీఆర్ తెలంగాణలో కూడా తన ప్రత్యర్థులకు ఏదో ఒక కేసులతో వేధిస్తూనే ఉన్నారు. మొత్తం గా పరిస్థితులు ఎలావున్నా కెసిఆర్ మోడీ కంట్రోల్‌లో పనిచేస్తున్నారన్న ప్రచారమే బలంగా పాకుతోంది. విపక్ష నేతలు కూడా దీనిని గట్టిగానే నమ్ముతున్నారు. అందుకే కెసిఆర్‌ను దూరం పెట్టారు. ఐక్యతారాగంలో కెసిఆర్ కోరస్ లేకుండా జాగ్రత్త పడుతున్నారు. బెంగళూరు సమావేశం కాంగ్రెస్ కనుసన్నల్లోనే జరుగ నుందని తేలిపోయింది. సోనియా కూడా ఈ సమావేశంతో చేరుకుగా వ్యవహరించాలని చూస్తున్నారు. మొత్తంగా బిజెపికి వ్యతిరకేంగా కాంగ్రెస్ కూటమిని బలోపేతం చేయడం లో అన్ని పార్టీలు సంసిద్ధంగా ఉన్నాయి. కాంగ్రెస్ లేకుండా ముందుకు వెళ్లలేమని ఆయా పార్టీల నేతలు నమ్ముతున్నారు. హిమాచల్ తరవాత కర్నాటకలో గెలుపు తరవాత కాంగ్రెస్‌లో కూడా ఆత్మస్థయిర్యం పెరిగింది. రానున్న కాలంలో బిజెపి వర్సెస్ కాంగ్రెస్ కూటమి అన్నట్లుగా పోరు ఉండబోతోందని అంచనా వేయవచ్చు.

## "జగనన్న సురక్ష" కార్యక్రమం ద్వారా ప్రజలుకు విలువైన సేవలు:----

ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి



నంద్యాల మా ప్రతినిధి జూలై 13 విభారె న్యూస్ :- గురువారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో "జగనన్న సురక్ష" కార్యక్రమానికి హాజరైన శ్రీశైలం శాసన సభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా 11 రకాల సర్టిఫికెట్స్ ను ప్రజలకు అందిస్తూ మరియు ఇతర సమస్యల కొరకు "జగనన్నకు చెబుదాం" అనే ప్రత్యేక డెస్క్ ను ఏర్పాటు చేసి ప్రజలకు ఎంతో విలువైన సేవలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని గనుక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్టంలో కుల, మత, ప్రాంత, వర్గ, పార్టీ తారతమ్యం లేకుండా అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్నారని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలు అందాలనే ముఖ్య ఉద్దేశంతో "జగనన్న సురక్ష" కార్యక్రమాలు చేపడుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు,జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ధ్రువపత్రాల కొరకు తిమ్మాపురం గ్రామ సచివాలయ పరిధిలో నివసిస్తున్న 1400 నివాసాలకు గాను 1287 అప్లికేషన్స్ రాగా అందులో నేడు 1253 మందికి సర్టిఫికెట్స్ అందించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. మిగిలిన వాటిని కూడా ప్రభుత్వ అధికారులు విచారణ చేసి త్వరగతిన ప్రజలకు అందించాలని అధికారులకు ఎమ్మెల్యే తెలియజేసారు. ఇంత భారీ ఎత్తున గ్రామంలో సర్వే నిర్వహించి ధ్రువపత్రాలు మంజూరు విషయంలో శ్రమించిన మహానంది మండల అధికారులకు, తిమ్మాపురం గ్రామ సచివాలయ ఉద్యోగస్తులకు, ప్రజా ప్రతినిధులకు, వాలంటీర్లకు ఎమ్మెల్యే ప్రత్యేకించి ధన్యవాదములు తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలకు మంజూరు అయిన సర్టిఫికెట్స్ లో కొన్నింటిని ఎమ్మెల్యే శ్రీ శిల్పా చక్రపాణి రెడ్డి మరియు స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా ప్రజలకు అందించారు. కార్యక్రమం అనంతరం గ్రామంలోని ప్రజలు వారి సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తేవగా సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం వైస్సార్సీపీ సమన్వయకర్త శ్రీ శిల్పా భువనేశ్వర రెడ్డి గారు మరియు మహానంది మండల వైస్సార్సీపీ నాయకులు, మండల మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన ఆదిములకు సతీష్ పై చర్యలు తీసుకోవాలి -సిపిఐ




కర్నూలు, జులై 13విభారె న్యూస్ :కర్నూల్ నగరంలోని 17 వ వార్డులో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిములపు సురేష్ తమ్ముడు ఆదిమూలపు సతీష్ అక్రమంగా ఆక్రమించిన బుడ్డా బుడ్డి మసీద్ స్థలాన్ని, అక్రమంగావారి విద్యాసంస్థల ముందు రోడ్డు ఆక్రమించి షాపులు వ్యక్తిగత పార్కులు నిర్మించి వారి తల్లిదండ్రుల విగ్రహాలను రోడ్డులో అడ్డంగా నిర్మించినప్పటికీ వాటి పైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యాన్ని వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ నగర సహాయ కార్యదర్శి మహేష్ అధ్యక్షత వహించగా ఈ ధర్నాలో పాల్గొన్నసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే జగన్నాథం, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి లో మాట్లాడుతూ కంచె చేసున్న మేసింది అనే విధంగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిముల సురేష్ వ్యవహారం ఉందని వారు విమర్శించారు కర్నూల్ నగరంలోని మున్సిపల్ స్థలాలను రోడ్లను కాపాడాల్సినటువంటి మంత్రి పదవిలో ఉంటూ తన తమ్ముడు ద్వారా మున్సిపల్ స్థలాలు మన్యం భూములను ఆక్రమిస్తూ ప్రభుత్వం నిబంధనలో తొక్కుతున్నారని ప్రజల, ప్రభుత్వస్థలాలను, భూములను, కాపాడాల్సినకాపాడాల్సిన మంత్రియే బకాసోరుల్లా ప్రభుత్వ స్థలాలను కాజేస్తూ ఉంటే మీ అధికార బలానికి భయపడి ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోకపోవచ్చు ఏమో కానీ భారత కమ్యూనిస్టు పార్టీగా చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు ఇప్పుడు సిపిఐ ఆధ్వర్యంలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్నామని కర్నూల్ మున్సిపల్ శాఖ అధికారులు అందించి అక్రమ నిర్మాణాలను అక్రమంగా నిర్మించిన విగ్రహాలను తొలగించాలని లేనిపక్షంలో మున్సిపల్ కమిషనర్ తన పదవీకి రాజీనామా చేసి మంత్రికి అడుగులకు మడుగులొత్తే అనుకుంటే మాత్రం రాజకీయ పార్టీలో చేరాలి తప్ప ప్రజల చేత కట్టిన పన్నుల నుండి జీతాలు తీసుకుంటూ మంత్రి అనుచరులకు ఊడిగం ప్రజలు చూస్తూ ఊరుకోరని వారు హెచ్చరించారు బుడ్డా బుడ్డి మసీద్ స్థలంలోని 15 ఎకరాలను ఆదిమూలపు సతీష్ ఆక్రమణలో ఉందని దాన్ని విడిపించి పేద ప్రజలకు ఇవ్వాలని అలా కానీ పక్షంలో సిపిఐ పార్టీగా అలక కట్టి అక్రమ పొలాలను దున్ని పేద ప్రజలకు పంచుతామని వారు హెచ్చరించారు ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, సిపిఐ కర్నూల్ నగర కార్యవర్గ సభ్యులు సురేషు, బినన్న, నల్లన్న, ఖాజా హుస్సేన్, నగర సమితి సభ్యులు బాబయ్య, కుమారు, రామచంద్రుడు, శ్రీకాంత్,కోటమ్మ, హుస్సేన్ భాష, బాలకృష్ణ, మధు, రాంబాబు శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న మున్సిపల్ సచివాలయ ఉద్యోగస్తులు.

ఎమ్మిగనూరు జులై 13 విభారె న్యూస్.ప్రజా సమస్యలు సంవత్సరాలు తరబడి ఉన్నాయని నేటికీ ప్రజా సమస్యలు పరిష్కారం చేయడంలో మున్సిపల్ అధికారులు సచివాలయ ఉద్యోగులు పరిష్కారంలో విఫలం అయ్యారని సిపిఎం పట్టణ నాయకులు బి రాముడు కె కృష్ణ ఆరోపించారు.గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సచివాలయం వద్ద నిరసన



తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సమస్యలు పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు సచివాలయ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు.శివన్న నగర్ వార్డులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అయినా రోడ్లు డ్రైనేజీలు కాలువలు త్రాగునీటి సమస్యలు ఇప్పటికీ పరిష్కారం చూపలేదన్నారు. పరిష్కారమయ్యే వీధి స్తంభాలు ,నీటి ట్యాంకు బోర్ రిపేర్ చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు వాడుకోవటానికి నీళ్లకు ఇబ్బంది పడుతున్నారు.వెంటనే మరమ్మత చేసి నీళ్ల ట్యాంక్ సమస్యను పరిష్కరించాలి. ముఖ్యంగా జగనన్న అధికారంలోకి వస్తే నిత్యవసర సరుకులు తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రజలకు చౌకగా అందజేస్తామని ప్రస్తుతం బియ్యం చక్కెర తప్ప మిగతావన్నీ మరిచారన్నారు. కందిపప్పు అయితే నాలుగు నెలలు అయింది ఇంతవరకు ప్రజలకు ఇవ్వలేదు అన్నారు ఒక వైపు కరువుతో ప్రజలు అల్లాడిపోతున్నారు నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగిపోతూ ఉన్నాయి టమోటా పండ్లు పచ్చిమిర్చి కొనాలంటే ప్రజలు భయపడుతున్నారు. ఇటువంటి సమయంలో జగనన్న సబ్సిడీ ద్వారా ప్రజలకు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.అదేవిధంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికై ఈనెల 26 నుంచి 31తేదీ వరకు పాదయాత్ర సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజల పై సేర్వ చేపట్టారు. వార్డులో ప్రజలు సమస్యల సాధనకే ఉద్యమించాలని ప్రజలను కోరారు జిల్లా సమగ్ర అభివృద్ధికి ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని ఆ ప్రాంత ప్రజలందరికీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు టైలర్ లక్ష్మన్న,నాగరాజు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, శేఖర్, భాస్కర్,ఆలీ, మాధవ,వీరేష్, పంపయ్య, హెచ్ వలి పాల్గొన్నారు.

## ఆరోగ్య పరీక్షల కోసం మైసూర్ కు ప్రయాణిస్తున్న ముస్లిం మైనారిటీ మహిళలకు, పురుషులకు బహుజన సమాజ్ పార్టీ సహాయం.



కర్నూలు, జులై 13విభారె న్యూస్ :కర్నూలు నగరంలో రైల్వే స్టేషన్ పేద ప్రజలకు నడవలేని స్థితిలో ఒకరు, మెడ కు సంబంధించి న సమస్యతో నొప్పి బరించలేని స్థితిలో ఉండి అత్యవసరంగా వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మైసూర్ పోవడానికి ముస్లిం మైనారిటీ మహిళలకు,పురుషులకు రైలు టికెట్లు ఆగమేగాల మీద సమకూర్చిన బహుజన సమాజ్ పార్టీ కర్నూలు జిల్లా మరియు కర్నూల్ నియోజకవర్గం ఇంచార్జ్ అరుణ్ కుమార్ మరియు నగర అధ్యక్షులు సాదిక్ అలీ మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.అలాగే అరుణ్ కుమార్ మాట్లాడుతూ మీ ప్రయాణం సురక్షితంగా సాగాలని త్వరగా కోలుకోవాలని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి కర్నూలు కి రావాలని గాడి అరుణ్ కుమార్ ఆ అల్లాః దీవెనలు మీకు ఉండాలని ఆకాంక్షిస్తున్నారు.

## మున్సిపల్ వాహన డ్రైవర్ విజయ భాస్కర్ మృతి



నంద్యాల మా ప్రతినిధి జూలై 13 విభారె న్యూస్ :-.: నంద్యాల పురపాలక సంఘ కార్యాలయంలో వాటర్ ట్యాంక్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్ . విజయభాస్కర్ సోమవారం రాత్రి సంజీవనగర్ శ్రీనివాస నగర్ ప్రధాన రహదారిలో చందన బ్రదర్స్ బోర్డు వద్ద వెళ్తుండగా గుర్తుతెలియని ద్విచక్ర వాహనం ఎదురుగా వచ్చి ఢీ కొట్టి ప్రమాదానికి గురిచేసి పారిపోయారు .స్థానికులు ఆసుపత్రికి తరలించారు. కోలుకోలేక బుధవారం రాత్రి చనిపోయినట్లు బంధువులు తెలిపారు. డ్రైవర్ విజయ భాస్కర్ మృతి పట్ల కుటుంబ సభ్యులకు మున్సిపల్ అధికారులు ప్రగాఢ సానుభూతి తెలిపారు . ప్రభుత్వ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్ . అబ్దుల్ ఖాదర్ , వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు సుబ్బారెడ్డి, సెక్రెటరీ పోలిరెడ్డి, కర్నూలు జిల్లా అధ్యక్షులు మరియు సౌత్ జోన్ సెక్రెటరీ వై. నాగేశ్వర రావు. ప్రభుత్వ డ్రైవర్లు, మోహన్, తిరుమల్, సామేలు, త్రినాధ్, అహమ్మద్ హుస్సేన్ ఆయన మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## పోలీసు కుటుంబాలకు కార్పస్ ఫండ్ చెక్కులు అందజేసిన జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్.





కర్నూలు జూలై 12 విభారె న్యూస్. పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం.జిల్లా పోలీసు శాఖలో పని చేస్తూ వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత పోలీసు కుటుంబాలకు ఛీఫ్ ఆఫీస్ నుండి వచ్చిన కార్పస్ ఫండ్ చెక్కులను జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం అందజేశారు. జిల్లా పోలీసుశాఖ తరపున ఎల్లప్పుడూ పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ భరోసా కల్పించారు. ఇందులో ....1) జగన్ (ఎస్సై.625 ) కర్నూలు తాలుకా పోలీసుస్టేషన్ లో పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన భార్య అంజలి దేవి కి రూ.1లక్ష కార్పస్ ఫండ్ చెక్కును అందజేశారు.2) ఎస్.అన్సర్ భాషా ( పిసి.3262) కర్నూలు ఒకటవ పట్టణ పోలీసుస్టేషన్ లో పనిచేస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.ఈయన భార్య సన ఆఫ్రీన్ కి రూ.1లక్ష కార్పస్ ఫండ్ చెక్కును అందజేశారు.

## ఎన్నారై పంచ్ ప్రభాకర్ పై కేసు నమోదు.



కర్నూలు జూలై 13 విభారె న్యూస్.ఎన్ఆర్ఐ పంచ్ ప్రభాకర్పై ఎమ్మిగనూరు రూరల్ పోలీస్స్టేషన్లో గుడికల్లు గ్రామానికి చెందిన దేవదాసు అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు.విదేశాల్లో ఉన్న ప్రభాకర్ రెడ్డి సోషల్ మీడియా ద్వారా దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలిపారు. అతనికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాలు మద్దతు తెలిపాయి. దీంతో ప్రభాకర్పై కేసు నమోదు చేసినట్లు రూరల్ సీఐ మోహన్ రెడ్డి తెలిపారు.

# 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆరా... కేటీఆరా..?


హైదరాబాద్, జూలై 13, అన్నీ అనుకున్నట్టుగా జరిగి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే ముఖ్యమంత్రి అయ్యేది ఎవరు? కేసీఆరా?.. కేటీఆరా?.. ఈ చర్చ గత కొంతకాలంగా జరుగుతున్నది. ముచ్చటగా మూడోసారి సీఎం అయ్యేది కేసీఆరేనని స్వయంగా కేటీఆర్ వ్యాఖ్యానించారు. కానీ, కేసీఆర్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసినా ఐదారు నెలలు మాత్రమే కంటిన్యూ అవుతారనే టాక్ ఆ పార్టీ నేతల్లో వినిపిస్తున్నది. లోక్‌సభ ఎన్నికలకు ముందో లేక తర్వాతో కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి రాష్ట్ర బాధ్యతలను కేటీఆర్‌కు అప్పగిస్తారనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.కేసీఆర్ ఇమేజ్‌తోనే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లి గెలవాలన్నది బీఆర్ఎస్ వ్యూహం. గెలిచిన తర్వాత సీఎం ఎవరవుతారన్నది ఆ పార్టీకి మాత్రమే సంబంధించిన వ్యవహారం. ఎన్నికలకు ముందే కేటీఆర్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాలని బీఆర్ఎస్ భావించడం లేదు. అలాంటి ప్రకటన చేస్తే అది దుస్సాహసమే అవుతుందని ఆ పార్టీకి తెలుసు. అందుకే బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం..సౌత్ ఇండియాలోనే థర్డ్ టైమ్ సీఎం అయిన రికార్డు కేసీఆర్‌కే సొంతం అని కేటీఆర్ పలు సందర్భాల్లో వ్యాఖ్యానించారు. కానీ అసెంబ్లీ ఎన్నికలు అయిపోగానే జరిగే లోక్‌సభ ఎన్నికలపై కేసీఆర్ స్పెషల్ ఫోకస్ పెట్టనున్నారు. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా అందులో చేరే అవకాశాలున్నట్టు ఇప్పటికే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జాతీయ రాజకీయాల్లో యాక్టివ్ రోల్ పోషించాలన్నది కేసీఆర్ ఆలోచన. అందుకే అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్‌కు సమదూరం పాటిస్తూ పక్కా వ్యూహంతో గులాబీ బాస్ అడుగులేస్తున్నారు.రాష్ట్రంలో రెండోసారి అధికారంలోకి రాగానే వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టును క్రియేట్ చేసి కేటీఆర్‌కు ఆ బాధ్యతలను కేసీఆర్ అప్పగించారు. పార్టీకి అధ్యక్షుడు కేసీఆరే అయినా బీఆర్ఎస్‌గా పేరు మార్చిన తర్వాత రాష్ట్రంలో పార్టీకి సంబంధించిన మొత్తం వ్యవహారాలను కేటీఆరే చక్కదిద్దుతున్నారు. మరోవైపు పాలనా వ్యవహారాల్లోనూ చురుగ్గా ఉన్నారు. డీఫ్యాక్టో సీఎంగా వ్యవహరిస్తున్నారనే ముద్ర ఆయనపై ఉండనే ఉన్నది. అనేక శాఖలకు సంబంధించిన సమీక్షా సమావేశాల్లోనూ పాల్గొంటున్నారు.ఇటీవల జిల్లాల పర్యటన సందర్భంగా అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులను కూడా కేటీఆరే ప్రకటిస్తున్నారు. సీఎం తరహాలోనే ఢిల్లీకి స్పెషల్ ఫ్లయిట్‌లలో వెళ్తున్నారు. రాష్ట్ర పర్యటనల్లో హెలికాప్టర్లను విస్తృతంగా వినియోగిస్తున్నారు. కేసీఆర్‌ను కలవడానికి ఎమ్మెల్యేలకు తగిన అవకాశాలు లేకపోవడంతో వారు కేటీఆర్‌ను కలిసి పనులు చక్కదిద్దుకుంటున్నారు. ఆయనకు దగ్గరైతే పార్టీలో పదవులు, స్థానం, టికెట్ ఖాయమనే భావన లీడర్లలో నెలకొన్నది.కేసీఆర్ తర్వాత ఎవరు అని పార్టీ నేతలను ప్రశ్నిస్తే వెంటనే కేటీఆర్ అనే సమాధానమే వినిపిస్తున్నది. పార్టీలో ట్రబుల్ షూటర్‌గా హరీశ్‌రావుకు గుర్తింపు ఉన్నా నిర్వహణ విషయంలో మాత్రం కేసీఆర్ తర్వాత కేటీఆర్ అనేది స్థిరపడింది. తాజాగా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఇద్దరు సొంత పార్టీ నేతల మధ్య విభేదాల పరిష్కారంలో భాగంగా తాటికొండ రాజయ్యను ప్రగతి భవన్‌కు రావాల్సిందిగా ఆదేశించింది కూడా కేటీఆరే. దేశానికి కేసీఆర్.. రాష్ట్రానికి కేటీఆర్ అనేది ఎస్టాబ్లిష్ అయింది.ప్రాంతీయ పార్టీగా దాదాపు ఇరవై ఏండ్లకు పైగా కొనసాగిన టీఆర్ఎస్ గతేడాది దసరా నుంచి బీఆర్ఎస్‌గా మారింది. జాతీయ రాజకీయాల్లో యాక్టివ్ అయ్యి నేషనల్ పార్టీగా గుర్తింపు పొందాలన్నది ఆ పార్టీ టాస్క్. కేంద్రంలో చక్రం తిప్పే స్థాయికి ఎదగాలన్నది దీర్ఘకాలిక వ్యూహం. గత లోక్‌సభ ఎన్నికల సందర్భంగానే నాన్-బీజేపీ, నాన్-కాంగ్రెస్ ఫ్రంట్ పేరుతో పలు ప్రాంతీయ పార్టీలతో కేసీఆర్ సంప్రదింపులు జరిపారు. కానీ అది అనుకున్న తీరులో సక్సెస్ కాలేదు. బీఆర్ఎస్ పేరుతో ఒంటరిగానే వెళ్లేలా ఇతర రాష్ట్రాల్లోకి ఎంట్రీ అవుతున్నారు. మహారాష్ట్రలో వందలాది మందిని చేర్చుకుంటూ జిల్లా కేంద్రాల్లో పార్టీ ఆఫీసులను ఓపెన్ చేస్తున్నారు. పార్టీ బలపడే యాక్షన్ ప్లాన్‌తో బహిరంగసభలను నిర్వహిస్తున్నారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ స్లోగన్‌తో తనదైన శైలిలో ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ ఎంట్రీకి ప్లాన్ చేస్తున్నారు. ఎంపీ సీట్ల సంఖ్యను పెంచుకోవడంపై దృష్టి పెట్టారు. ఒక పొలిటికల్ ప్రెషర్ గ్రూపుగా ఎస్టాబ్లిష్ కావాలని గులాబీ బాస్ భావిస్తున్నారు. కేంద్రంలో ఏర్పడేది సంకీర్ణ ప్రభుత్వమేననే భావనతో ఏ కూటమి అధికారంలోకి వచ్చినా అందులో చేరడానికి గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు.అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్‌తో సమదూరం పాటిస్తున్నట్టు పైకి కనిపిస్తున్నా ప్రధాని మోడీతో కేసీఆర్ ఇప్పటికే రహస్య ఒప్పందం కుదుర్చుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఢిల్లీ మద్యం కుంభకోణంలో కవిత పేరు తెరపైకి రావడం, మూడుసార్లు ఈడీ విచారించడంతో దర్యాప్తు సంస్థలను బీజేపీ ఉసిగొల్పుతున్నదంటూ కేసీఆర్ ఫైర్ అయ్యారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నదంటూ బహిరంగంగా విమర్శించారు.కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత నుంచి కాంగ్రెస్‌పైకి బాణం ఎక్కుపెట్టారు. కేంద్ర ప్రభుత్వంతో తమకు సంబంధమే లేదంటూ స్టేట్‌మెంట్స్ ఇచ్చినా జూన్ చివరి వారంలో కేటీఆర్ ఢిల్లీ వెళ్లి పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. ఇవి బీజేపీకి దగ్గరయ్యే పొలిటికల్ మీటింగులనే ఊహాగానాలు వచ్చాయి. ఈ సమయంలోనే బీజేపీకి బీ-టీమ్ బీఆర్ఎస్ అని రాహుల్‌గాంధీ కామెంట్ చేశారు.పదేండ్లుగా కేంద్రంలో అధికారానికి దూరమైన కాంగ్రెస్ ఈసారి ఎలాగైనా గద్దెనెక్కేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నది. అందులో భాగంగానే భారత్ జోడో యాత్ర చేపట్టింది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ పవర్‌లోకి రావడంతో ఆశలు చిగురించాయి. తదుపరి జాబితాలో తెలంగాణ చేరింది. ఎలాగూ రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో తిరిగి పవర్‌లోకి వస్తామన్న నమ్మకం ఆ పార్టీలో ఉన్నది. ఈ ప్రభావంతో లోక్‌సభ ఎన్నికల్లోనూ ఈసారి సీట్లు పెరుగుతాయని ఆశలు పెట్టుకున్నది.తగిన సంఖ్యా బలం లేకుంటే యూపీఏ కూటమిలో లేని ప్రాంతీయ పార్టీల సహకారాన్ని కోరే ఆలోచనా లేకపోలేదు. బీజేపీకి బీఆర్ఎస్ బీ-టీమ్ అంటూ ఇప్పుడు ఆరోపిస్తున్నా, గులాబీ పార్టీతో పొత్తు ఉండదని రాహుల్ తెగేసి చెప్పినా భవిష్యత్తులో మద్దతు కోరే అవకాశాలూ ఉన్నాయి. సరిగ్గా అలాంటి ఆప్షన్‌తోనే అఖిలేశ్ ద్వారా కేసీఆర్ తన వంతు ప్రయత్నాలు స్టార్ట్ చేశారు. యూపీఏ అయినా, ఎన్డీఏ అయినా సంకీర్ణ సర్కార్‌లో బీఆర్ఎస్ చేరిక అనివార్యమయ్యేలా కేసీఆర్ పావులు కదుపుతున్నారు.పాలిటిక్స్‌లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరన్న ఫిలాసఫీకి తగినట్టుగా బీఆర్ఎస్ దూరదృష్టితో అడుగులేస్తున్నది. జాతీయ స్థాయిలో చక్రం తిప్పే చాణక్య వ్యూహంతో కేసీఆర్ వ్యవహరిస్తున్నారు. కేంద్రంలో కేసీఆర్.. రాష్ట్రంలో కేటీఆర్ ఫార్ములా వర్కౌట్ కావాలన్నది ఆ పార్టీ వ్యూహం. నౌ ఆర్ నెవర్ తరహాలో ఇప్పుడు కాకపోతే ఇక కేటీఆర్ సీఎం అయ్యేదెప్పుడు అనే చర్చలకు ఈ ఏడాది చివర్లోనే ఫుల్‌స్టాప్ పడనున్నది. కేసీఆర్ ఫొటోతోనే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లినా కాబోయే సీఎం ఎవరనేది కాలం తేల్చనున్నది.

# పలు రాష్ట్రాల్లో వరదలు.. 9 రోజుల్లో 1100 రైళ్ల సర్వీసులపై ఎఫెక్ట్!



దిల్లీ: భారీ వర్షాలు ఉత్తరాదిని ముంచెత్తుతున్నాయి! ముఖ్యంగా హిమాచల్‌ప్రదేశ్ జమ్మూ- కశ్మీర్, ఉత్తరాఖండ్, హరియాణాల్లో తీవ్రత అధికంగా ఉంది.యమునా నది ఉద్ధృతితో దేశ రాజధాని దిల్లీలోనూ వీధులు నీటమునిగాయి. ఆయా రాష్ట్రాల్లో వరదల ధాటికి పెద్దఎత్తున రహదారులు ధ్వంసమయ్యాయి. పట్టాలపై నీళ్లు చేరడంతో రైలు ప్రయాణాలూ ప్రభావితమయ్యాయి. ఈ క్రమంలోనే జులై 7 నుంచి 15వ తేదీ మధ్యలో 600కుపైగా ఎక్స్‌ప్రెస్ రైళ్లు, 500కుపైగా ప్యాసింజర్ రైళ్ల రాకపోకలపై వరదల ప్రభావం పడినట్లు రైల్వేశాఖ తాజాగా వెల్లడించింది.'ఈ తొమ్మిది రోజుల వ్యవధిలో దాదాపు 300 ఎక్స్‌ప్రెస్ రైళ్లు రద్దయ్యాయి. 191 రైళ్లను దారి మళ్లించాం. 167 రైళ్ల రాకపోకలను పరిమితం చేశాం. అదే విధంగా 406 ప్యాసింజర్ రైళ్లు రద్దయ్యాయి. 28 ప్యాసింజర్ రైళ్లను దారి మళ్లించగా.. 110 ట్రైన్ల రాకపోకలను పరిమితం చేశాం' అని ఉత్తర రైల్వే జోన్ గురువారం ప్రకటించింది. ఇదిలా ఉండగా.. వరదల ధాటికి హిమాచల్ ప్రదేశ్ అతలాకుతలమైన విషయం తెలిసిందే. వరద బీభత్సంలో ఇప్పటివరకు 88 మంది మృతి చెందారు. 16 మంది గల్లంతు కాగా.. 100 మందికి గాయాలయ్యాయి. ఆకస్మిక వరదలతో పెద్దసంఖ్యలో ఇళ్లు ధ్వంసమయ్యాయి.

# పోలీసునంటూ బెదిరించి విద్యార్థినిపై అత్యాచారం



దిల్లీ: దేశ రాజధాని దిల్లీలో దారుణం చోటుచేసుకుంది. తాను పోలీసునంటూ ఓ అమ్మాయిని బెదిరించి అత్యాచారానికి ఒక వ్యక్తి పాల్పడ్డాడు. ఆమె తన బాయ్‌ఫ్రెండ్‌తో ఉన్న ఫొటోలు చూపించి ఆమెపై అత్యాచారం చేశాడు.గతవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. జులై 7న ఓ కాలేజీ విద్యార్థిని తన బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి కారులో వెళ్తుండగా ఓ వ్యక్తి బైక్‌పై వారిని అనుసరించాడు. వారి ఫొటోలు, వీడియోలు తీశాడు.ఆ అమ్మాయిని ఇంటిదగ్గర దిగబెట్టి బాయ్‌ఫ్రెండ్ వెళ్లగానే నిందితుడు ఆమె దగ్గరకు వచ్చాడు. తాను పోలీసునని చెప్పి.. ఆమె వీడియోలు సోషల్ మీడియాలో పెడతానని బెదిరించాడు. ఆ తర్వాత అపార్ట్‌మెంట్ బయటే ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. దీనిపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుణ్ని అరెస్టు చేసినట్లు తెలిపారు.

# ఎడతెరిపిలేని వర్షం.. సింగరేణిలో నిలిచిన బొగ్గు ఉత్పత్తి

కొత్తగూడెం: బుధవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది.వర్షం కారణంగా పని ప్రాంతంలో యంత్రాలపై పనిచేయడం కష్టతరంగా మారింది. గనుల్లోని రోడ్లు బురదమయం కావడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.ఉభయ జిల్లాల్లోని ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తి స్తంభించింది. కొత్తగూడెం ఏరియాలోని మూడు ఉపరితల గనుల్లో 15 వేల టన్నులు, మణుగూరు ఏరియాలోని రెండు ఉపరితల గనుల్లో 15 వేల టన్నులు, ఇల్లందు ఏరియాలోని మరో రెండు ఉపరితల గనుల్లో 7 వేల టన్నుల మేరకు బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. వర్షం నిరంతరాయంగా కురుస్తుండటంతో రెండో షిఫ్ట్‌లో కూడా బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడనుంది. ఈరోజు రాత్రికి వర్షం తగ్గుముఖం పడితే శుక్రవారం ఉదయం నుంచి బొగ్గు ఉత్పత్తి పనులు యథావిధిగా ప్రారంభమవుతాయని సింగరేణి అధికారులు తెలిపారు.



# బొత్స సత్యనారాయణ ఇష్టానుసారం మాట్లాడటం సరికాదు.. హెచ్చరించిన మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ : ఆంధ్రప్రదేశ్ మంత్రి బొత్స సత్యనారాయణపై రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ విద్యా వ్యవస్థ గురించి తెలుసుకోకుండా, బొత్స సత్యనారాయణ ఇష్టానుసారం మాట్లాడటం సరికాదు అని హెచ్చరించారు. కరీంనగర్‌లో మంత్రి గంగుల కమలాకర్ మీడియాతో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థ మెరుగుపడిందని కమలాకర్ స్పష్టం చేశారు. ఉమ్మడి ఏపీలో తెలంగాణలో కేవలంలో 297 గురుకులాలు మాత్రమే ఉండేవి. కానీ ఇప్పుడు గురుకులాల సంఖ్య 1009కి చేరిందన్నారు. రాష్ట్ర గురుకులాల్లో ఇప్పుడు పది లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని పేర్కొన్నారు. ఏపీలో ఇప్పటికీ గురుకులాల సంఖ్య పెరగలేదని కమలాకర్ తెలిపారు. ఏపీలోని గురుకులాలను పదో తరగతి వరకు పరిమితం చేశారని చెప్పారు.ఎన్నో ఏండ్లు పోరాడి సాధించుకున్న తెలంగాణపై ఇంకా విషం చిమ్మడం సరికాదని కమలాకర్ పేర్కొన్నారు. నాడు ఉమ్మడి ఏపీలోనూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకంగా బొత్స మాట్లాడారని గుర్తు చేశారు. టీఎస్‌పీఎస్సీలో తప్పు జరిగితే పట్టుకుంది ప్రభుత్వమే అని చెప్పారు. తప్పు చేసినవారిని శిక్షిస్తున్నాం. కానీ ఏపీలో ఉద్యోగాలను దొంగదారుల్లో అమ్ముకుంటున్నారు. కనీసం ఒక్కరినైనా పట్టుకున్నారా బొత్స చెప్పాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో ఎమ్మెల్యేలు, ఏపీపీఎస్సీ మెంబర్లే వసూళ్లు చేసి ఉద్యోగాలు ఇస్తున్నారు. బొత్స సత్యనారాయణ వీటన్నింటిపై సాయంత్రం లోపు స్పందించాలి అని గంగుల కమలాకర్ సవాల్ విసిరారు.

# 26 రఫేల్ విమానాల కొనుగోలు ప్రతిపాదనలకు డీఏసీ ఆమోదం

దిల్లీ: రెండు రోజుల పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ఫ్రాన్స్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా ఫ్రాన్స్‌తో పలు ఒప్పందాలు కుదుర్చుకోనున్నట్లు సమాచారం.ముఖ్యంగా 26 రఫేల్ ఎం రకం యుద్ధవిమానాలు, మూడు స్కార్పీన్ శ్రేణి జలాంతర్గాములను కొనుగోలుకు భారత్ సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన రక్షణశాఖ ప్రతిపాదనలకు డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (డీఏసీ) తాజాగా ఆమోదం తెలిపింది. దీంతో ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. ఆ దేశంతో ఒప్పందం కుదుర్చుకుంటే 22 సింగిల్ సీటర్ రఫేల్ మెరైన్ విమానాలు, నాలుగు రెండు సీట్ల శిక్షణ విమానాలు భారత నౌకాదళానికి అందనున్నాయి. వీటి కొనుగోలుకు సుమారు రూ.90వేల కోట్ల అవుతున్నట్లు అంచనా వేస్తున్నప్పటికీ.. ఒప్పందం పూర్తైన తర్వాతే కచ్చితమైన విలువ తెలియనుంది.వీటితోపాటు ఫ్రాన్స్‌కు చెందిన శాఫ్రాన్ కంపెనీ.. భారత్‌కు చెందిన ఒక సంస్థతో కలిసి సంయుక్తంగా విమాన ఇంజిన్‌ను అభివృద్ధి చేసే అంశంపైనా ఒప్పందం కుదుర్చుకొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తాజా ఒప్పందం పూర్తయితే 22 సింగిల్ సీటర్ రఫేల్-ఎం జెట్‌లు, నాలుగు శిక్షణ విమానాలు భారత నౌకాదళానికి అందనున్నాయి. వీటిని స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన విమానవాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌పై మోహరిస్తారు. వాయుసేన కోసం భారత్ ఇప్పటికే 36 రఫేల్ జెట్‌లను ఫ్రాన్స్ నుంచి కొనుగోలు చేయగా.. ఆ దేశ సహకారంతో భారత్‌లో ఇప్పటికే ఆరు స్కార్పీన్ జలాంతర్గాములను నిర్మించారు.



# సామాన్యులకు సైతం అర్ధమయ్యే రీతిలో ప్రవచనాలను అందిస్తూ భక్త జన మనసులను దోచుకుంటున్న సరస్వతి పుత్రుడు

**-నేడు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు జన్మదినం**

చాగంటి కోటేశ్వరరావు ఒక ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త. అతను తూర్పు గోదావరి జిల్లా కాకినాడ వాస్తవ్యులు. ఇతను తండ్రి చాగంటి సుందర శివరావు, తల్లి సుశీలమ్మ. 1959 జూలై 14వ తేదిన ఇతను జన్మించారు. కోటేశ్వరరావు సతీమణి సుబ్రహ్మణ్యేశ్వరి. వీరికి ఇద్దరు పిల్లలు; అతను ధారణ శక్తి, జ్ఞాపకశక్తి చెప్పుకోదగ్గవి. మానవ ధర్మం మీద ఆసక్తితో అష్టాదశ పురాణములను అధ్యయనము చేసి, తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్ధమయ్యే రీతిలో ప్రవచనాలను అందిస్తూ, భక్త జన మనసులను దోచుకున్నారు. ఉపన్యాస చక్రవర్తి, శారదా జ్ఞాన పుత్ర, ఇత్యాది బిరుదులను అందుకున్నారు. చాగంటివారు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో మేనేజర్ గా పనిచేస్తున్నారు. అతను భార్య వ్యవసాయశాఖలో ఉన్నతాధికారిణి. చాగంటివారు ఆఫీసుకు సాధారణంగా సెలవు పెట్టరు. ఒక్కసారి కూడా లేట్ పెర్మిషన్స్ తీసుకోరు. ప్రవచనాలకు అతను పారితోషికం తీసుకోరు. ఎక్కడికైనా బయట నగరాలకు వెళ్లి ప్రవచనాలు ఇవ్వాల్సివస్తే అతను తన సొంత డబ్బుతో టికెట్ కొనుక్కుని ప్రయాణం చేస్తారు తప్ప నిర్వాహకులనుంచి డబ్బు తీసులేదు. ఇంతవరకు అతనుకు కారు లేదు. ఆఫీసుకు కూడా మోటార్ సైకిల్ మీద వెళ్తారు. మండల దీక్షతో 42 రోజుల పాటు సంపూర్ణ రామాయణమును, 42 రోజుల పాటు భాగవతాన్ని, 30 రోజుల పాటు శివ మహా పురాణాన్ని,, 40 రోజుల పాటు శ్రీ లలితా సహస్ర నామ స్తోత్రమును అనర్గళంగా ప్రవచించి పండిత, పామరుల మనసులు దోచుకొని, విన్నవారికి అవ్యక్తానుభూతిని అందిస్తున్నారు. కాకినాడ పట్టణ వాస్తవ్యులనే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్నఎంతో మంది తెలుగు వారికి తనదైన శైలిలో ఎన్నో అమృత ప్రవచనములు అందజేయుచున్నాడు. అతను ఎంతటి ఖ్యాతి గడించారో, కొన్ని వివాదాల్లో కూడా చిక్కుకున్నారు కానీ నెమ్మదిగా వాటినుంచి బయటపడ్డారు.చాగంటి వారికి ఆరేడేళ్ల వయసులో జనకులు గతించారు. అతనుకు ఇద్దరు అక్కలు, ఒక చెల్లెలు, ఒక తమ్ముడు ఉన్నారు. తల్లిగారు కష్టపడి నలుగురు పిల్లలను పెంచారు. వారికి ఆస్తిపాస్తులు లేవు. నిరుపేద కుటుంబం. సంసారానికి తాను మాత్రమే పెద్ద దిక్కు అన్న స్పృహ పొటమరించగా చాగంటి వారు అహోరాత్రాలు సరస్వతీ ఉపాసనే లక్ష్యంగా విద్యను అభ్యసించారు. పాఠశాల స్థాయినుంచి అతను విద్యాబుద్ధులు వికసించాయి. అతను యూనివర్సిటీ స్థాయివరకు గోల్డ్ మెడలిస్టుగా ఎదిగారు.అతను ధారణాశక్తి గొప్పది. ఒకసారి శంకరుల సౌందర్యలహరి తిరగేస్తే అది మొత్తం అతను మదిలో నిలిచిపోతుంది. ఎక్కడ ఏ పేజీలో ఏమున్నదో చెప్పగలరు.అతను ఉద్యోగంలో చేరాక తోబుట్టువుల బాధ్యతను స్వీకరించారు. అక్క, చెల్లెలు, తమ్ముడుకు తానే తన సంపాదనతో వివాహాలు చేశారు. కుటుంబం కోసం తన కష్టార్జితాన్ని మొత్తం ధారపోశారు.అప్పుడపుడు కాకినాడలో అయ్యప్ప దేవాలయంలో సాయంత్రం కూర్చుని భక్తులముందు భారతభాగవత ప్రవచనాలు ఇచ్చేవారు. ఏనాడూ డబ్బు పుచ్చుకునే వారు కారు. అతను స్వరలాలిత్యం, ధారణ, విజ్ఞానం, విశదీకరణ భక్తులను ఆకర్షించాయి. అభిమానులు పెరిగారు.పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో అనుకుంటాను. ఎక్కడో ఒకచోట చాగంటి వారిని కలిశారు. "మీ గురించి ఎంతో విన్నాను. మీ ఆధ్యాత్మిక పరిజ్ఞానం అసాధారణం. మీ ప్రవచనాలు నాకు బాగా నచ్చాయి. ముఖ్యంగా మీ పాండితీప్రకర్ష అమోఘం. ఇప్పుడు నేను మంచి స్థితిలో ఉన్నాను. ఏమైనా అడగండి. చేసిపెడతాను" అన్నారు పీవీ.చాగంటి వారు నవ్వేసి "మీకూ, నాకు ఇవ్వాల్సింది ఆ పరమాత్మే తప్ప మరెవరూ కారు. మీ సహృదయానికి కృతజ్ఞతలు. నాకేమీ ఆశలు లేవు." అని నమస్కరించి బయటకు వెళ్లిపోయారు.అతను బయటప్రాంతాల్లో ప్రవచనాలు ఇవ్వడం వారి అమ్మగారు 1998 లో స్వర్గస్తులు అయ్యాక ప్రారంభించారు. ఎందుకంటే చాగంటి వంశంలో గత ఆరు తరాలుగా ఆ సరస్వతి కటాక్షం ఎవరో ఒక్కరికే వస్తున్నది. ఈ తరంలో ఆ శారదాకృప నలుగురు పిల్లలలో చాగంటి కోటేశ్వర రావు పై ప్రసరించింది. ఆ మాత దయను తృణీకరించలేక తనకు తెలిసిన జ్ఞానాన్ని లోకానికి పంచుతున్నారు చాగంటి వారు.చాగంటి కోటేశ్వర రావు ప్రసంగించిన ప్రవచనాలు సంపూర్ణ రామాయణము, ఇవి బాల కాండ నుండి పట్టాభి షేకము వరకు చెప్పబడ్డాయి. శివ పురాణములోని భక్తుల కథలు, మార్కండేయ చరిత్ర, నంది కథ, జ్యోతిర్లింగ వర్ణన, లింగావిర్భావము, రమణ మహర్షి జీవితము మొదలైన అనేక విషయాలు చోటు చేసుకున్నాయి. విరాట పర్వము అనే ప్రవచనంలో భారతము లోని అజ్ఞాత వాస పర్వము వివరించబడింది. భాగవతము అనే ప్రవచనంలో భాగవతుల కథలు, కృష్ణావతారం యొక్క పూర్తి కథ చోటు చేసుకుంది. భాగవత ప్రవచనాలలో ప్రథమముగా శ్రీకృష్ణ నిర్యాణం, పాండవుల మహాప్రస్థాన కథ చోటు చేసుకున్నాయి. సౌందర్య లహరి ఉపన్యాసాలు ఆదిశంకరాచార్య విరచిత సౌందర్యలహరికి వివరణ ఉంది. శిరిడీ సాయి బాబా కథ చోటు చేసుకుంది. ఇంకా రుక్మిణీ కల్యాణం, కనకధారాస్తోత్రం, గోమాత విశిష్టత, భజగోవిందం, గురుచరిత్ర, కపిల తీర్థం, శ్రీరాముని విశిష్టత, తిరుమల విశిష్టత, హనుమజ్జయంతి, హనుమద్వైభవం, సుందరకాండ, భక్తి, సామాజిక కర్తవ్యం,

## మొదటి ఘాట్ రోడ్డులో చిరుత సంచారం

తిరుమల తిరుమల ఘాట్ రోడ్డులో చిరుత నంచారం మరోసారి కలకలం రేపింది. చిరుత 56వ మలుపు వద్ద రోడ్డు దాటుతూ వాహనదారులకు కనిపించింది. దాంతో వారు టిటిడి విజిలెన్స్ అధికారులకు నమాచారం అందించారు. తిరుమల జీఎన్సీ టోల్ గేట్ నుండి గుంపు గుంపులుగా వాహనదారులను అనుమతిన్తున్నారు. చిరుత సంచరించిన ప్రదేశానికి టిటిడి అటవీ శాఖా అధికారులు చేరుకున్నారు. చిరుతను అటవీ ప్రాంతంలోకి తరిమేందుకు డప్పు శబ్ధాలు చేస్తున్నారు.

## అర్చకులకు వంశపారంపర్య హక్కుపై మంత్రివర్గ నిర్ణయం అభినందించిన స్వరూపనందేంద్ర స్వామి

విశాఖపట్నంఅర్చకులకు వంశపారంపర్య హక్కులు కల్పించేందుకు ఏపీ కేబినెట్ తీర్మానం చేయడం పట్ల విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి స్పందించారు. అర్చకుల వంశపారంపర్య హక్కులపై ఏపీ కేబినెట్ తీర్మానం ఆమోదయోగ్యంగా ఉంది. అసెంబ్లీలో చట్టబద్దంగా నిర్ణయం తీసుకునేందుకు ఏపీ కేబినెట్ తీర్మానం చాలా అవసరం. అర్చక కుటుంబాల దశాబ్దాల కల నెరవేర్చడానికి కృషి చేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డికి అభినందనలు. అర్చక వృత్తికి బ్రాహ్మణులు దూరమవుతున్న సమయంలో ఇది హర్షించదగ్గ పరిణామమని అన్నారు

## పలమనేరులో కీచక హోంగార్డు

చిత్తూరు జిల్లాలోని పలమనేరుకు చెందిన హోంగార్డు చాంద్ బాషా తన భార్య నబీహా ను నెల రోజులుగా గదిలో పెట్టి తాళం వేసిన దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కనీసం తాగడానికి మంచినీళ్ల కూడా ఇవ్వకుండా శాడిజం ప్రదర్శించారని బాధితురాలు పేర్కొంది. బాత్రూం ట్యాంకు నీళ్లు తాగి బతికానని.. తీవ్రంగా కొట్టడంతో చేతి వేళ్లు విరిగిపోయాయని వాపోయింది. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు...

## కరెంట్ షాక్ తగిలి లారీ డ్రైవర్ మృతి

గుంటూరు కరెంట్ షాక్ తో లారీ డ్రైవర్ మృతి చెందాడు. గుంటూరు జిల్లా పట్టాభిపురం అశోక్ నగర్ 4/1 లో ఘటన చోటు చేసుకుంది. రోడ్డు పక్కన పార్కు చేసి ఉన్న లారీ తీసే క్రమంలో ట్రాన్స్ఫార్మ్ కు లారీ డోరు తగిలింది. విద్యుత్ షాక్ తగిలి డ్రైవర్ అక్కడికక్కడే క్రింద పడి మృతిచెందాడు. మృతి చెందిన డ్రైవర్ ముపాళ్ల మండలం లంకెల కూరపాడు కు చెందిన మిరియాల శ్రీనివాస్ గా గుర్తించారు. ఘటన స్థలానికి చేరుకున్న పట్టాభిపురం పోలీనులు, మృతదేహాన్ని గుంటూరు ప్రభుత్వ తరలించారు.

## బీసీల అభ్యున్నతికి ప్రాధాన్యత

విశాఖపట్నం రాష్ట్రంలో బీసీలకు సంబంధించి సామాజిక న్యాయం, వారి లక్ష్యసాధన కోసం పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నామని ఎంపి జీవిఎల్ తెలిపారు. గురువారం అయన మిడియాతో మాట్లాడారు. గత ఏడాది నుంచి ఏపీలో 142 కులాలకు బీసీలకు రిజర్వేషన్ లభిస్తోందని, ఇంకా సామాజిక హక్కుల సాధన కోసం పలు సామాజిక వర్గాల ప్రతినిదులు తమ తో సంప్రదింపులు జరిపారని చెప్పారు.

# పార్టీ నేతలకు కన్సెల్టెన్సీ క్లాసులు

విజయవాడ, జూలై 13,ఏపీ రాజకీయాల్లో పొలిటికల్ కన్సల్టెంట్ల చాలా కాలం క్రితమే మొదలైంది. అన్ని ప్రధాన పార్టీలు కన్సల్టెంట్లుగా పిలుచుకునే వ్యూహకర్తల్ని నియమించు కున్నాయి. పార్టీలు ఏవైనా అన్ని విషయాల్లో పెత్తనం కన్సల్టెంట్ల చేతిలోకి వెళ్లడం అయా పార్టీలోని నాయకుల్ని మాత్రం చికాకు పెడుతోంది.కన్సల్టెంట్లు ఎవరంటే.. "మీ చేతి గడియారంలో సమయాన్ని చూసి మీకు చెప్పవాళ్లనే కన్సల్టెంట్లు" అంటారని ఓ చలోక్తి ఉంది. ఏపీలో రాజకీయ పార్టీలకు సేవలందించే వాటికి ఇది అతికినట్టు సరిపోవచ్చు. ఒకప్పుడు వ్యాపారాలకు పరిమితమైన కన్సల్టెన్సీ సేవలు రాజకీయాల్లోకి కూడా వేగంగా వచ్చేశాయి. ఏపీలో 2019 ఎన్నికలకు ముందు రాజకీయాల్లో ఈ తరహా కన్సల్టెంట్ల సేవలు మొదలయ్యాయి. ఇప్పుడు ప్రధాన పార్టీలైన వైసీపీ, టీడీపీలు రెండు తమ పార్టీలను గెలుపు బాట పట్టించడానికి కన్సల్టెంట్లను నియమించుకున్నాయి.ఏపీలో అధికారంలో ఉన్న వైఎస్సార్సీపీ మళ్లీ గెలుపు కోసం ఐపాక్ సేవలు వినియోగించుకుంటోంది. 2019 ఎన్నికల విజయం ఐపాక్ పాత్ర గణనీయంగా ఉందని వైసీపీ అధ్యక్షుడు జగన్ బలంగా నమ్మడంతో రెండోసారి కూడా ఆ సంస్థకు బాధ్యతలు అప్పగించారు.ఇక తెలుగు దేశం పార్టీకి ఒకప్పటి ఐపాక్ బృందంలోని రాబిన్ శర్మ నేతృత్వంలోని షో టైమ్ కన్సల్టెన్సీ సేవలు అందిస్తోంది. ఒకప్పటి ప్రశాంత్ కిషోర్ బృందంలోని సభ్యుడైనా రాబిన్ శర్మ బృందం దాదాపు రెండేళ్లుగా టీడీపీకి సేవలు అందిస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలన్ని ఇప్పుడు పొలిటికల్ కన్సల్టెంట్ల చెప్పు చేతల్లో నడుస్తున్నాయి. ప్రధాన పార్టీలు రెండు తమ రాజకీయ వ్యూహ రచన బాధ్యతలు కన్సల్టెంట్లకు అప్పగించి ఎత్తుగడలు రచించే పని అప్పగించేయడంతో ఏపీలో ఎన్నికల హడావుడి కొద్ది నెలల క్రితమే మొదలైపోయింది.సాంప్రదాయక రాజకీయాలకు కాలం చెల్లి, కన్సల్టెంట్ల హవా నడుస్తుండటంతో ఏపీలో రాజకీయాలు ఎన్నికలకు ముందే వేడెక్కుతున్నాయి. పోటాపోటీగా వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఈ కన్సల్టెంట్ల వల్ల పార్టీలకు ఒరిగే ప్రయోజనం ఎంతో తెలియదు కానీ ఒక్కో పార్టీ డబ్బును లెక్క చేయకుండా వెదజల్లుతోంది.ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన పార్టీ రాజకీయాలు పొలిటికల్ కన్సల్టెంట్ల కను సన్నల్లోనే నడుస్తున్నాయి. సాంప్రదాయక మాధ్యమాలలో వార్తల్ని కూడా ఈ కన్సల్టెన్సీలు ప్రభావితం చేస్తున్నాయనే ప్రచారం కూడా బలంగా ఉంది. ఐదేళ్ల క్రితం టీడీపీ హయంలో ఏపీలో కన్సల్టెన్సీల సేవలు మొదలయ్యాయి. నిజానికి ఈ సంస్థలు చేసే పని తక్కువ, చెప్పుకునేది ఎక్కువ అనేట్టు వాటి తీరు ఉండేది. అధికారం పీఠం మీద నుంచి టీడీపీ తప్పుకోగానే మరో కన్సల్టెన్సీ సంస్థ తెరపైకి వచ్చింది.చంద్రబాబు హయంలో ప్రభుత్వానికి ప్రచారం కల్పించడానికి అంతర్జాతీయ బ్రాండ్‌తో ఓ కన్సల్టెన్సీకి నెలకు మూడున్నర కోట్లు చెల్లించి నియమించుకున్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు తమకు తాము చేసుకున్న ప్రచారాన్ని కూడా ఈ సంస్థ తన ఖాతా?లో వేసుకునేదనే ఆరోపణలు ఉన్నాయి. రోజువారీ నివేదికల్లో తమ ప్రమేయం లేని అంశాలను కూడా తామే ప్రభావితం చేసినట్లు చెప్పుకుని అప్పటి ముఖ్యమంత్రి మెప్పు పొందేవి. ఏడాదికి దాదాపు రూ.30కోట్ల రుపాయలు ఈ కన్సల్టెన్సీకి ప్రభుత్వం చెల్లించేది. అదే సమయంలో ఎన్నికల ఏడాది ప్రభుత్వ బడ్జెట్ మొత్తం ఆ సంస్థ కనుసన్నల్లోనే కేటాయింపులు చేసింది.ఇప్పుడు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం కూడా ఇదే తరహాలో సాగుతోంది. ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారం కోసం ఒకటికి రెండు కన్సల్టెన్సీలను నియమించుకుంది. జాతీయ స్థాయిలో ప్రచారం కోసం రెండు సంస్థలతో ఒప్పందాలు చేసుకుంది. వీటిలో ఒకటి పిఆర్ సంస్థ కాగా మరొకటి జాతీయ స్థాయి మీడియా సంస్థగా సమాచారం. వీటి సేవల కోసం ప్రభుత్వం నుంచి ఎంత చెల్లిస్తున్నారనే అధికారిక లెక్కలు లేవు. ప్రచార కార్యక్రమాలతో పాటు సర్వేలు నిర్వహించే బాధ్యతలు కూడా వాటికి అప్పగించారు. మరోవైపు పార్టీ తరపున ఐపాక్ సేవలు వాడుకుంటోంది.అటు తెలుగుదేశం పార్టీకి మరో రకమైన సమస్యలు ఉన్నాయి. టీడీపీలో ఉన్న సొంత ప్రచార విభాగాన్ని మొదట్నుంచి పటిష్టంగా నిర్వహిస్తుంటారు. పబ్లిసిటీ, పిఆర్ బాధ్యతల కోసం ప్రత్యేకంగా ఓ టీమ్ పనిచేస్తుంటుంది. ప్రచారం , పబ్లిక్ రిలేషన్స్ వ్యవహారాల్లో టీడీపీ చాలా కాలం క్రితమే ఆరితేరింది.మీడియా విభాగాల్లో పనిచేసిన సీనియర్ల పర్యవేక్షణలో అక్కడ వ్యవహారాలు సాగుతుంటాయి. పొలిటికల్ కన్సల్టెన్సీ సేవల్ని వినియోగించుకోవడం మొదలయ్యాక అక్కడ కొత్త సమస్యలు మొదలయ్యాయి. టీడీపీ ప్రచార విభాగం, పబ్లిసిటీ విభాగాలు చేపట్టే కార్యక్రమాలను కూడా కన్సల్టెంట్లు తమ ఖాతాలో వేసుకోవడం మొదలు పెట్టినట్టు తెలుస్తోంది. దీనిపై పార్టీ వర్గాల్లో అసంతృప్తి ఉంది. కష్టం ఒకరిదైతే దానిని మరొకరు క్లెయిమ్ చేసుకోవడంపై అసంతృప్తి వ్యక్తమవుతోందిఈ రకమైన పరిస్థితి వైసీపీలో కూడా ఉంది. వైసీపీ తరపున పార్టీ వ్యవహారాలు పర్యవేక్షించే మీడియా విభాగం, ప్రభుత్వ కార్యక్రమాలకు సమాచార శాఖ, సోషల్ మీడియా ప్రచారానికి డిజిటల్ కార్పొరేషన్ వంటివి పనిచేస్తున్నాయి. ఈ క్రమంలో ఎవరి ప్రమేయం లేకుండా జరిగే ప్రచారాన్ని కూడా కన్సల్టెంట్లు తమ ఖాతాల్లో వేసుకుని క్రెడిట్ కొట్టేస్తుండటం పార్టీల పెద్దలు గమనించడం లేదని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. పత్రికల్లో టీవీల్లో వచ్చే రోజు వారీ కథనాలు, అయా పార్టీలకు అనుకూలంగా వచ్చే వార్తలు కూడా తమ చాతుర్యం వల్లేనని చెప్పుకోవడం వీటికి అలవాటై పోయిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# చంద్రయాన్... ఆ పావు గంటే కీలకం



నెల్లూరు, జూలై 13, జులై 14న చంద్రయాన్ 3 ఇస్రో చేపట్టనున్న చంద్రయాన్ 3 మిషన్ పై అంచనాలు పెరుగుతున్నాయి. దేశమంతా ఈ ప్రయోగంపై ఆసక్తి చూపిస్తోంది. జులై 14వ తేదీన మధ్యాహ్నం 2.35 నిముషాలకు శ్రీహరి కోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ఈ ప్రయోగం చేపట్టనుంది ఇస్రో. చంద్రయాన్ 2కి ఇది కొనసాగింపు అని ఇప్పటికే వెల్లడించింది. 2019 సెప్టెంబర్‌లో చంద్రయాన్ 2 ప్రయోగాన్ని చేపట్టింది ఇస్రో. అయితే...ఆన్‌బోర్డ్ కంప్యూటర్, ప్రపల్షన్ సిస్టమ్‌లలో లోపాల కారణంగా అది సాఫ్ట్ ల్యాండింగ్ అవ్వలేదు. చంద్రుడి ఉపరితలంపై అది క్రాష్ అయింది. ఆ ప్రాజెక్ట్‌లో తలెత్తిన సమస్యల్ని గుర్తించిన సైంటిస్ట్‌లు ఆ సవాళ్లను అధిగమించేలా చంద్రయాన్ 3ని తెరపైకి తీసుకొచ్చారు. సేఫ్ ల్యాండింగ్ అయ్యేలా జాగ్రత్తలు తీసుకున్నారు.

1. చంద్రుడి ఉపరితలంపై సాఫ్ట్‌గా ల్యాండ్ అయ్యేలా చేయడం
2. రోవర్ సరైన విధంగా చంద్రుడిపై తిరిగేలా చేయడం
3.సైంటిఫిక్ ఎక్స్‌పెరిమెంట్స్

2020 జనవరిలో ఇస్రో తొలిసారి చంద్రయాన్ 3పై ప్రకటన చేసింది. డిజైన్‌పై పని చేస్తున్నామని, త్వరలోనే స్పేస్‌క్రాఫ్ట్ అసెంబ్లింగ్ పూర్తవుతుందని అప్పట్లో వెల్లడించింది. చంద్రయాన్ 2 కన్నా పకడ్బందీదా దీన్ని డిజైన్ చేశారు. ముఖ్యంగా ల్యాండర్ లెగ్స్‌ని మరింత దృఢంగా తయారు చేశారు. నిజానికి 2021లోనే ప్రయోగించాలని భావించినా కొవిడ్ కారణంగా వాయిదా వేయాల్సి వచ్చింది. ఇక సెకండ్ వేవ్ వల్ల మరింత జాప్యం జరిగింది. అప్పటికే ప్రపల్షన్ సిస్టమ్ టెస్టింగ్ పూర్తైంది. ఇన్ని రోజుల తరవాత జులై 14న లాంఛ్ చేస్తామని ఇస్రో అధికారికంగా ప్రకటించింది. ద్వారా ఈ ప్రయోగం చేపట్టనున్నారు. ల్యాండర్, రోవర్ మాడ్యూల్ వేరువేరుగా ఉన్న ఈ స్పేస్ క్రాఫ్ట్ చంద్రుడి సౌత్ పోల్‌కి సమీపంలో ల్యాండ్ అవ్వనుంది. ఒక లూనార్ డే అంటే మన భూమిపై 14 రోజుల పాటు అక్కడ ఆపరేట్ అవుతుంది. చంద్రయాన్ 2 ట్రాజెక్టరీలోనే చంద్రయాన్ 3 కూడా కొనసాగుతుంది. ప్రపల్షన్ మాడ్యూల్ భూమి చుట్టూ పలుసార్లు తిరిగి చంద్రుడిపై దిగుతుంది. చంద్రుడిపై గ్రావిటీకి తగ్గట్టుగా మాడ్యూల్ మెల్లగా కిందకు దిగుతుంది. ల్యాండర్ విడిపోతుంది. లాంఛ్ అయినప్పటి నుంచి సరిగ్గా నెల రోజుల తరవాత చంద్రుడిపై మాడ్యూల్ దిగుతుంది. ఇస్రో అంచనాల ప్రకారం ఆగస్టు 23-24 వ తేదీల్లో అది ల్యాండ్ అవుతుంది. అయితే..చంద్రుడిపై సన్‌రైజ్ ఎలా ఉందన్న దానిపైనే ల్యాండింగ్ ఎప్పుడవుతుందన్నది ఆధారపడి ఉంటుంది. సన్‌రైజ్‌లో ఆలస్యం జరిగితే..ల్యాండింగ్ కూడా లేట్ అవుతుంది. అదే జరిగితే...ఇస్రో ల్యాండింగ్‌ని సెప్టెంబర్‌కి రీషెడ్యూల్ చేస్తుంది. కానీ...ఈ మిషన్‌లో అసలైన క్రూషియల్ పాయింట్ ఇదే. ల్యాండింగ్‌కి కనీసం 15 నిముషాల సమయం పడుతుంది. అందుకే...ఇస్రో మాజీ ఛైర్‌పర్సన్ కే శివన్ "15 మినిట్స్ ఆఫ్ టెర్రర్" అని డిఫైన్ చేశారు. ఒక్కసారి సేఫ్‌గా ల్యాండ్ అయిన తరవాత ల్యాండర్ నాలుగు సైంటిఫిక్ పేలోడ్స్‌ని చంద్రుడి ఉపరితలంపై డిస్ప్లే చేస్తుంది. అవే చంద్రుడిపై ఉన్న వాతావరణ పరిస్థితులను స్టడీ చేస్తాయి. ఈ మాడ్యూల్‌లో పరికరం అమర్చి ఉంటుంది. భూమి ఎంత కాంతిని రిఫ్లెక్ట్ చేస్తుంది..? ఎంత ఎమిట్ చేస్తోంది..? అనే డేటాని ఈ పరికరం సేకరిస్తుంది. ఇక రోవర్ ప్రగ్యాన్ కెమికల్ టెస్ట్‌ల ద్వారా లూనార్ సర్‌ఫేస్‌పై పరిశోధనలు చేపడుతుంది.

చెంగాలమ్మ సెంటిమెంట్ ఏంటంటే

జులై 14వ తేదీ కోసం యావత్ దేశం వేయి కళ్లతో ఎదురు చూస్తోంది.. మరికొన్ని గంటల్లో అద్భుతం సాకారం కానుంది. చంద్రయాన్ -3 ప్రయోగం కోసం దేశం మొత్తం శ్రీహరి కోటవైపు చూస్తోంది. 14వ తేదీన మధ్యాహ్నం 2.35 గంటలకు జియో సింక్రనస్ లాంచ్ వెహికల్ ఎంకే-3 సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి నింగిలోకి దూసుకెళ్లనుంది. ఇందుకోసం ఇప్పటికే ఇస్రో అన్ని ఏర్పాట్లు చేసింది. ప్రయోగాన్ని కచ్చితంగా విజయవంతం చేయాలని అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఇదిలా ఉంటే ఇస్రో ఏ ప్రయోగాన్ని చేపట్టినా, ముందు ఒక ఆలయాన్ని సందర్శించడం ఆనవాయితీగా వస్తోంది.అదే తిరుపతి జిల్లాలోని సూళ్లూరు పేట పట్టణంలోని చెంగాళమ్మ ఆలయాన్ని సందర్శిస్తుంటారు. ఈ ఆనవాయితీ దశాబ్దాల నుంచి వస్తోంది. అంతరిక్ష ప్రయోగాలు విజయవంతం కావాలని ఇస్రో ఛైర్మన్‌తో పాటు మరికొందరు అధికారులు ఈ ఆలయాలంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. చెంగాళమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన తర్వాతే రాకెట్ ప్రయోగాలు చేపట్టడం ఇస్రోకు ఒక సెంటిమెంట్. ఇటీవల ఇస్రో చేపట్టి ఖూఒఙ-అ55 రాకెట్ ప్రయోగానికి కూడా ముందు ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ చెంగాళమ్మ ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఇస్రో తాజాగా చేపడుతోన్న చంద్రయాన్-3 ప్రయోగం నేపథ్యంలో కూడా ఇస్రో ఛైర్మన్ చెంగాళమ్మ ఆలయాన్ని సందర్శించనున్నారు. ఇంతకీ శాస్త్రవేత్తలు ఈ ఆలయాన్ని ఎందుకు దర్శిస్తారు.? ఈ ఆలయం చరిత్ర ఏంటి.? లాంటి ఆసక్తికర విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం..తిరుపతి జిల్లా, తమిళనాడు సరిహద్దు ప్రాంతమైన సూళ్లూరు పేటలో ఉందీ ఆలయం. ఈ ఆలయానికి కొన్ని వందల ఏళ్ల చరిత్ర ఉంది. ఈ ఆలయానికి తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. ఈ ఆలయానికి ఎన్నో ఏళ్ల చరిత్ర ఉంది. పదో శతాబ్దకాలంలో పశువుల మేతకు తీసుకెళ్లిన కొందరు యువకులు పవిత్ర కళంగి అనే నదిలో ఈతకు వెళ్లారని, నీటి ప్రవాహం ధాటికి కొట్టుకుపోతూ ఒక శిలను పట్టుకొని ప్రాణాలతో బయటపడ్డారంటా.. అనంతరం ఆ యువకులంతా ఆ శిలను బయటకు తీసి ఒడ్డు మీద ఉన్న ఓ చెట్టు వద్దకు చేర్చారు. యువకులు ఆ శిలను పడుకోబెట్టగా తిరిగి ఉదయం వచ్చే చూసే సరికి నిలబడి కనిపిచింది. దీంతో ఆశ్చర్యానికి గురైన గ్రామస్థులు.. ఆ మహిషాసురమర్ధనియే స్వయంభుగా వెలిసిందని భావించి.. విగ్రహాన్ని గ్రామంలోకి తీసుకెళ్లి నిర్మించారని చెబుతారు.

## మరో వివాదంలో అంజూ యాదవ్

తిరుపతి, జూలై 13, వివాదాస్పద పోలీసు అధికారిణి అంజూయాదవ్ ప్రవర్తన మరోసారి కలకలం రేపింది. సిఎం జగన్ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తావా అంటూ జనసేన నాయకుడి చెంప చెళ్లు మనిపించింది తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో జనసేన కార్యకర్తల ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. జనసేన అధినేత పవన్‌పై సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా పట్టణంలోని పెళ్లిమండం వద్ద సీఎం దిష్టిబొమ్మను దహనం చేసేందుకు జనసేన నేతలు యత్నించారు.అయితే దిష్టిబొమ్మ దహనానికి అంగీకరించబోమని మహిళా సీఐ అంజు యాదవ్ వారికి తెలిపారు. ఆ తర్వాత దిష్టిబొమ్మ దహనానికి యత్నించడంతో పలువురు నేతలను పోలీసులు గృహనిర్బంధం చేశారు. జనసేన నేతలు పోలీసులను ఏమార్చి కూడలి వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో జనసేన నేతలపై సీఐ చేయిచేసుకున్నారు. ఓ నేత రెండు చెంపలపైనా ఆమె కొట్టారు. ఆమె తీరుపై జనసేన కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆమె వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.. నడిరోడ్డుపై తమ నేతపై చేయి చేసుకున్న సిఐని సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు.హోటల్ సమయానికి మూయలేదంటూ శ్రీకాళహస్తి సీఐ అంజూయాదవ్ ఓ మహిళపై దాడి చేసిన ఘటనపై జాతీయ మహిళా కమిషన్ సీరియస్ అయింది. ఈ ఘటనలో తక్షణం సీఐ అంజూయాదవ్‌పై కేసు పెట్టి .. ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డీజీపీని ఆదేశిస్తూ లేఖ పంపింది. మహిళపై అంజూయాదవ్ దాడి చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ ఘటనపై తెలుగుదేశం పార్టీ నేత వంగలపూడి అనిత ట్విట్టర్‌లో ఎన్‌సీడబ్ల్యూ ఛైర్‌పర్సన్ రేఖా శర్మకు ఫిర్యాదు చేశారు. వీడియోలు, బాధితురాలి వాంగ్మూలాన్ని చూసిన రేఖా శర్మ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. బాధిత మహిళ శ్రీకాళహస్తిలో ఓ హోటల్ నిర్వహిస్తున్నారు. మహిళ దగ్గరకు వెళ్లిన సీఐ అంజూ యాదవ్ ఆమె భర్త ఆచూకీ అడిగారు. అయితే మహిళ తెలియదని చెప్పడంతో ఆమెపై సీఐ అంజూ యాదవ్ రెచ్చిపోయారు. నడిరోడ్డుపై మహిళపై అమానుషంగా దాడి చేశారు. ఆమె చీర ఊడిపోతున్న సీఐ స్పందించలేదు. మహిళను బలవంతంగా జీప్ ఎక్కించి రాత్రి సమయంలో పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ కూడా నమోదయింది. సీఐ గతంలో వ్యవహరించిన విధానం కూడా వివాదాస్పదంగా ఉంది. తోటి పోలీసుల్ని కూడా ఆమె అసభ్యంగా తిడుతున్న వీడియోలు వైరల్ అయ్యాయి.

## అన్న తమ్ముడు చెరో పార్టీ నుంచి పోటీ

ఒంగోలు, జూలై 13,ప్రకాశంజిల్లా గిద్దలూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు వైసీపీ నేత, చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ సోదరుడు ఆమంచి స్వాములు రంగం సిద్ధం చేసుకుంటున్నారన్న వార్త రాజకీయాల్లో ఆశక్తిగా మారింది. చీరాల నియోజకవర్గంలో తన తమ్ముడు ఆమంచి కృష్ణమోహన్ రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడానికి తెరవెనుక రాజకీయాలు చేసిన వ్యక్తిగా ఆమంచి స్వాములుకు పేరుంది. దీంతో తమ్ముడు ఆమంచి కృష్ణమోహన్ పర్చూరు వైసీపీ ఇన్‌చార్జిగా ఉండగా అన్న ఆమంచి స్వాములు జనసేనలో చేరడం ఇటు చీరాల, అటు గిద్దలూరులో హాట్ టాపిక్‌గా మారింది. ఈనెల 15వ తేదిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్నారు స్వాములు. చీరాల నియోజకవర్గానికి చెందిన కాపు సంఘాల నాయకుడిగా ఉన్న ఆమంచి స్వాములు పెద్దసంఖ్యలో అన అభిమానులతో కలిసి వెళ్ళి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకునేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. కాపు సామాజిక వర్గం ఎక్కువగా ఉన్న గిద్దలూరు నియోజకవర్గం అయితే సేఫ్‌గా ఉంటుందని ఆమంచి స్వాములు భావిస్తున్నారు. ప్రస్తుతం గిద్దలూరు సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న అన్నా రాంబాబు గతంలో 2009 ఎన్నికల్లో ఇక్కడి నుంచే ప్రజారాజ్యం టికెట్‌పై పోటీ చేసి గెలుపొందారు. ఆ సమయంలో కాపు సామాజిక వర్గం నేతలు అన్నా రాంబాబుకు అండగా నిలబడ్డారు. ఇప్పుడు తాను జనసేన నుంచి పోటీ చేస్తే గెలుపు నల్లేరుపై నడకలా ఉంటుందని అనుకుంటున్నారు.మరోవైపు కంభం పట్టణంలో బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలోని రెండు రోజుల క్రితం నిర్వహించిన సమావేశానికి ఆమంచి స్వాములు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సమావేశంలో పలు ఆసక్తికరమైన వ్యాఖ్యలు, ప్రకటనలు చేశారు. ఈనెల 15వ తేదీన జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరుతున్నానని స్వాములు తెలిపారు. అలానే తాను గిద్దలూరు నుంచి పోటీ చేయబోతున్నానని అందుకు పవన్ కళ్యాణ్ ఒప్పుకున్నారని తెలిపారు. బలిజ సామాజిక వర్గం తో పాటు అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని ముందుకు వెళ్లి గిద్దలూరులో విజయం సాధిస్తానని తెలిపారు. అవసరమైతే గిద్దలూరులో స్థిర నివాసం ఏర్పరచుకుంటానని ఇక్కడే ఉండి గిద్దలూరు అభివృకి సహకరిస్తానని చెబుతున్నారు.

# పొత్తులపై పార్టీల్లో గందరగోళం

విజయవాడ, జూలై 13, (న్యూస్ పల్స్) పొత్తు?. అన్న మాట వింటే చాలు?. జనసేన కేడర్ ముఖాల్లో ఇది అని చెప్పడానికి వీల్లేని రకరకాల భావాలు కనిపిస్తున్నాయట. ఫేస్ రీడింగ్‌లో కాకలు తీరిన వారు సైతం వాటికి అర్థాలు వెదుక్కోలేక కిందా మీదా అవ్వాల్సి వస్తోందట. అలా ఎందుకయ్యా?. అంటే, పొత్తులపై తమ అధినేత పవన్‌కళ్యాణ్ ఒక్కో సందర్భంలో ఒక్కో రకంగా మాట్లాడుతుండడంతో?అడిగే వాళ్ళకు ఏం సమాధానం చెప్పాలో తెలియక వెర్రి చూపులు చూడాల్సి వస్తోందట కార్యకర్తలు. ఓ సందర్భంలో పొత్తు ఉంటుందని.. మరో సందర్భంలో మన మర్యాద తగ్గకుండా ఉంటుందని.. ఇంకో సందర్భంలో మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తామని.. వేరే సందర్భంలో బీజేపీ లేకున్నా ఫర్వాలేదనే రీతిలో ? తీరుకో రకంగా పవన్ కామెంట్లు చేస్తుండడంతో కేడర్‌కు చుక్కలు కనిపిస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. ఇదంతా చాలదన్నట్టు తాజాగా మరో గందరగోళం మాట మాట్లాడారట పవన్. పూర్తిగా అధ్యయనం చేశాకే పొత్తులపై నిర్ణయం అనే రీతిలో మాట్లాడిన తాజా మాటలతో పార్టీ కేడర్‌కు దిమ్మ తిరిగి బొమ్మ కనబడుతోందట. అంటే ఇన్నాళ్ళు అధ్యయనం లేకుండానే అధినేత ఇన్ని రకాల మాటలు మాట్లాడారా అని వాళ్ళలో వాళ్ళే గుసగుసలాడుకుంటున్నారట.పొత్తులపై ఇప్పుడు కొత్తగా అధ్యయనం చేయడమేంటీ..? గతంలో అవన్నీ ఆలోచించకుండా ఏదో నోటికొట్టిన మాటలు మాట్లాడేశారా ఏంటీ? అని ఏపీ పొలిటికల్ సర్కిల్స్‌లో కొత్త చర్చ మొదలైపోయింది. జనసేనకు ఉభయ గోదావరి జిల్లాల్లో తప్ప వేరే చోట అంతగా బలం లేదని, సీట్ల విషయంలో ఆ బలాబలాను బేరీజు వేసుకునే.. పోటీ గురించి ఆలోచించాలని గతంలో అన్నారు పవన్. మరి ఈ కామెంట్లు ఏ అధ్యయనం చేయకుండానే చేసేశారా..? ఒక ప్రధాన రాజకీయ పార్టీకి సారథ్యం వహిస్తున్న, ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుదామనుకున్న వ్యక్తి మాట్లాడాల్సింది ఇలాగేనా? అన్న ప్రశ్నలు వస్తున్నాయి. ఒక పద్ధతంటూ లేకుండా ఏదో? గాలి పోగేసి ..ఇలా పూటకో మాట మాట్లాడితే క్రెడిబులిటీ దెబ్బ తినదా అంటూ.. తలలు పట్టుకుంటున్నారట జనసేన నేతలు. ఒక్కోసారి ఒక్కో రకంగా మాట్లాడితే ప్రజల్లో కామెడీ అయిపోవడంతో పాటు కేడర్ కూడా కన్ఫ్యూజనులో పడి.. అసలుకే మోసం వస్తుందని అంటున్నారు. ఆ

# విరాట్‌తో స్నేహబంధం ప్రత్యేకమైంది.. మేమిద్దరం అలా ఉండం: ఛెత్రి



వారిద్దరు భారత క్రీడారంగంలో పెద్ద స్టార్లు. కెరీర్‌లో దూసుకుపోయినప్పటికీ స్నేహబంధం చిరస్మరణీయమంటూ ఎన్నోసార్లు నిరూపించారు. ఆ స్టార్ ఆటగాళ్లు భారత క్రికెటర్ విరాట్ కోహ్లీ టీమ్ఇండియా ఫుట్‌బాల్ టీమ్ కెప్టెన్ సునీల్ ఛెత్రి ఇటీవల ఛెత్రి నాయకత్వంలోనే భారత్ శాఫ్ ఛాంపియన్‌గా నిలిచింది. తాజాగా ఓ కార్యక్రమంలో విరాట్‌తో తన స్నేహబంధం గురించి ఛెత్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాము ఎప్పుడు కలిసినా చాలా అంశాలపై లోతుగా మాట్లాడుకుంటామని తెలిపాడు. ఒత్తిడి పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలనే దాని గురించి చర్చించుకుంటామని పేర్కొన్నాడు."మేమిద్దరం కలిసినప్పుడు చాలా విషయాలు చర్చకు వస్తాయి. సరదాగా మాట్లాడుకుంటూ జోక్స్ వేసుకుంటాం. అలాగే ఎన్నో కీలక విషయాల గురించి మాట్లాడుకుంటాం. అర్థవంతమైన చర్చలు జరుగుతాయి. అయితే, 24 గంటలూ మాట్లాడుకోవడం ఉండదు. ఒక్కోసారి నెలలు తరబడి మాట్లాడుకోని రోజులూ ఉన్నాయి. అయితే, అలా ఎందుకు జరిగిందనేది మేమిద్దరం అర్థం చేసుకుంటాం. గతంలో ఎక్కడ ముగించామో అక్కడి నుంచే ప్రారంభిస్తాం. ఒక్కోసారి నేను ఆవేశంగా మాట్లాడతా.. కొన్నిసార్లు విరాట్ అలాగే స్పందిస్తాడు. అది వ్యక్తిగతంగా మాత్రం ఉండదు.ఎవరికైనా నా కలల జీవితంపై పుస్తకం రాసే అవకాశం వస్తే.. నాకు నచ్చిన విధంగా మాత్రం కచ్చితంగా రాయలేరు. ఎందుకంటే సునీల్ ఛెత్రి అనేవాడు ఒకే ఒక్కడు ఉన్నాడు. అయితే, ఈ సందర్భంగా ఒక్క విషయం చెప్పదల్చుకున్నా. నేను ఇప్పుడు ఎలా ఉన్నానో జీవితాంతం అలా ఉండటమే నాకు గౌరవం. తప్పకుండా ఉంటానని బలంగా నమ్ముతున్నా. గత కొన్నేళ్లుగా నేను సాధించిన విషయాలు, ఆడిన మ్యాచ్‌లు, డ్రెస్సింగ్ రూమ్‌లో పంచుకున్న అనుభవాలు ఇప్పటికీ నమ్మశక్యం కావడంలేదు. ఇలాంటి అవకాశం ఇచ్చిన అభిమానులకు ధన్యవాదాలు చెబుతున్నా"అని సునీల్ తెలిపాడు. వచ్చే ఏడాది జనవరిలో ఆసియా కప్ ఉంది. ఆ తర్వాత సునీల్ ఛెత్రి ఆటకు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి.

# విండీస్.. ఇలాగైతే మనుగడ కష్టమే!



అనుకున్నదే అయింది.. తొలి టెస్టులో మొదటి రోజు వెస్టిండీస్ ఏ మాత్రం పోరాడలేక చేతులెత్తేసింది. కనీసం ఆ జట్టు కుర్రాడు అలిక్ అథనేజ్ (47)ను చూసైనా మిగిలిన ఆటగాళ్లు నేర్చుకోవాలి.తొలి టెస్టు మ్యాచ్ ఆడుతున్నామనే బెరుకు ఏమాత్రం లేకుండా సాధికారికంగా బ్యాటింగ్ చేశాడు. కాస్తలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నప్పటికీ.. భవిష్యత్తులో నాణ్యమైన ఆటగాడిగా మారతాడనడంలో ఎలాంటి సందేహం లేదు. అతడు మినహా మిగతా వారు విఫలం కావడంతో తొలి ఇన్నింగ్స్‌లో విండీస్ 150 పరుగులకే ఆలౌటైంది.భారత్ బౌలింగ్ పటిష్ఠంగా ఉందని తెలుసు. అందరూ అనుభవమున్న బౌలర్లు. వారిని ఎదుర్కోవాలంటే కాస్త సహనం ప్రదర్శించాలి. తొలి సెషన్‌లో ఓపెనర్లు కాసేపు ప్రతిఘటించారు. అశ్విన్ వేసిన అద్భుత బంతికి యువ బ్యాటర్ త్యాగ్‌నారాయణ్ (12) వద్ద సమాధానం లేదు. నిలకడగా ఆడి జట్టును కాపాడాల్సిన విండీస్ కెప్టెన్ క్రెయిగ్ బ్రాత్‌వైట్ (20) చెత్త షాట్‌కు ప్రయత్నించి పెవిలియన్‌కు చేరాడు. ప్రస్తుతం ఉన్న విండీస్ జట్టులో అతడే సీనియర్ కావడం గమనార్హం. అయినా, బాధ్యతారాహిత్యమైన ఆటతీరును ప్రదర్శించడం విమర్శలకు దారితీసింది. బ్లాక్‌వుడ్, జాసన్ హోల్డర్ కాసేపు భారత బౌలర్లను విసిగించారు. కీలక సమయంలో వారు కూడా ఔట్ కావడంతో విండీస్ పతనం తప్పలేదు. అలిక్ అథనేజ్ పోరాడటం వల్లే విండీస్ ఈ మాత్రం స్కోరైనా చేయగలిగింది.భారత బౌలర్లు విజృంభించిన పిచ్‌పై విండీస్ బౌలింగ్ దళం నిరాశపరిచింది. మ్యాచ్ జరిగే కొద్దీ స్పిన్‌కు అనుకూలంగా మారిందని టీమ్ఇండియా సీనియర్ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ చెప్పాడు. అలాంటి పిచ్‌పై విండీస్ స్పిన్నర్లు కార్న్‌వాల్, వారికాన్ పెద్దగా ప్రభావం చూపించలేదు. భారత ఓపెనర్లు యశస్వి, రోహిత్ శర్మ నిలకడగా పరుగులు రాబట్టారు. వీరిద్దరూ ఏమాత్రం రిస్క్ తీసుకోకుండా ఆడారు. ఈ క్రమంలో తొలి టెస్టు ఆడుతున్న యశస్వి జైస్వాల్ హాఫ్ సెంచరీ సాధించేలా ఉన్నాడు. విండీస్ పేసర్లు కీమర్ రోచ్, జాసన్ హోల్డర్ కట్టుదిట్టంగా బంతులను సంధించినా వికెట్ తీయడంలో విఫలమయ్యారు. ఇక అల్జారీ జోసెఫ్ వేసిన ఐదు ఓవర్లోనే 25 పరుగులు సమర్పించాడు. భారత బ్యాటర్లను కట్టడి చేయకపోతే విండీస్ ఘోర ఓటమిని చవిచూడాల్సి వస్తుంది.విండీస్ క్రికెట్‌కు పూర్వ వైభవం అందుకోవాలని ఆశిస్తున్న ఆ దేశ మాజీ క్రికెటర్లకు భరోసా ఇచ్చేలా యువకులు ఆడాలి. కానీ, త్యాగ్‌నారాయణ్ చంద్రపాల్, రీఫెర్, జోషువా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయారు. స్వదేశంలోని పిచ్‌లు వారికి అలవాటు. ఇక్కడా రాణించకపోతే విదేశాల్లో ఆడటం ఇంకా కష్టమవుతుంది. అథనేజ్‌ను చూసైనా యంగ్ క్రికెటర్లు నేర్చుకోవాలని మాజీలు సూచించారు. కనీసం రెండో ఇన్నింగ్స్‌లోనైనా పోరాటం చూపి భారత్‌కు సవాల్ విసురుతారో.. మళ్లీ కుదేలై త్వరగా మ్యాచ్‌ను కూడా సమర్పించుకొంటారో వేచి చూడాలి.

# 'నాన్నను నిందించొద్దు.. ప్రేమతో అలా చేశాడు; నాకు ఒరిగేదేం లేదు!'



టెన్నిస్‌లో ప్రస్తుతం కార్లోస్ అల్కారాజ్ ఒక సంచలనం. పురుషుల సింగిల్స్ విభాగంలో ప్రపంచ నెంబర్‌వన్‌గా ఉన్న అల్కారాజ్ వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్‌లో తొలిసారి సెమీస్‌లో అడుగుపెట్టాడు.బుధవారం హోల్గర్ రూనె (డెన్మార్క్)తో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో అల్కారాజ్ 7-6 (7/3), 6-4, 6-4తో గెలుపొందాడు. ఇక శుక్రవారం జరిగే సెమీఫైనల్స్‌లో యానిక్ సినెర్ (ఇటలీ)తో జొకోవిచ్ (సెర్బియా); డానిల్ మెద్వెదెవ్‌తో అల్కారాజ్ తలపడనున్నారు.అన్నీ అనుకున్నట్లు జరిగితే ఆదివారం జరిగే ఫైనల్లో జొకోవిచ్, అల్కారాజ్‌ల మధ్య ఆసక్తికర పోరు చూసే అవకాశముంది. ఈ విషయం పక్కనబెడితే కార్లోస్ అల్కారాజ్ తండ్రికి టెన్నిస్ అంటే ప్రాణం. అయితే వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ సందర్భంగా మ్యాచ్‌లను చూడడానికి వచ్చిన అల్కారాజ్ తండ్రి.. సెర్బియా స్టార్ నొవాక్ జొకోవిచ్ ప్రాక్టీస్ వీడియోనూ ఫోన్‌లో బంధించాడు.అయితే తన కొడుక్కి జొకోవిచ్ ఆటను చూపించడం కోసమే అతను ఈ పని చేశాడని కొంతమంది అభిమానులు ఆరోపించారు. అల్కారాజ్‌కు సహాయం చేసేందుకే ఇలా చేశాడని పేర్కొన్నారు. దీనిని అల్కారాజ్ ఖండించాడు. ఒక్క వీడియో చూడడం వల్ల తనకు పెద్దగా ఒరిగేది ఏమి లేదన్నాడు."మా నాన్నకు వ్యక్తిగతంగా టెన్నిస్ అంటే చాలా ఇష్టం. ఆయన తన ఎక్కువ సమయాన్ని ఆల్ ఇంగ్లండ్ టెన్నిస్ క్లబ్‌లోనే గడుపుతారు. అక్కడే కదా నెంబర్ వన్ నుంచి టాప్-20 ర్యాంకింగ్ ఉన్న ఆటగాళ్లు ప్రాక్టీస్ చేసేది. వాళ్లందరి ప్రాక్టీస్‌ను గమనిస్తూనే ఫోన్‌లో వీడియోలు తీసుకొని సంతోషపడడం ఆయనకు అలవాటు. ఇక జొకోవిచ్ ఆటతీరు అంటే నాన్నకు చాలా ఇష్టం. రియల్ లైఫ్‌లో నేను జొకోవిచ్‌తో మ్యాచ్ ఆడుతున్న సందర్భంలో నాన్న జొకోవిచ్‌కే సపోర్ట్ చేయడం చూశాను. అందుకే జొకో ఎక్కడ కనిపించినా ఆయన ఫోటోలను, ఆటను తన ఫోన్ కెమెరాలో బంధించడం చేస్తుంటాడు. అందుకే ఇందులో ఆశ్చర్యపడడానికి ఏం లేదు" అంటూ చెప్పుకొచ్చాడు.మరి మీ నాన్న జొకోవిచ్ ఆటను కెమెరాలో బంధించారు. ఫైనల్లో చాన్స్ ఉంటే తలపడే మీకు ఇది అడ్వాంటేజ్ కానుందా అని అడగ్గా.. దీనిపై అల్కారాజ్ స్పందిస్తూ.. "నాకు పెద్దగా ఒరిగేదేం లేదు.. దీనర్థం ఏంటంటే.. జొకోవిచ్ ఆటకు సంబంధించిన వీడియాలు ప్రతీ ప్లాట్‌ఫామ్‌లో కుప్పలు తెప్పలుగా ఉన్నాయి." అంటూ తెలిపాడు.

## స్వదేశంలో వరల్డ్‌కప్! టీమిండియా ప్రధాన సమస్య అదే! ఏమాత్రం తేడా జరిగినా..

పుష్కర కాలం తర్వాత వన్డే వరల్డ్‌కప్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. నాలుగేళ్లకు ఒకసారి జరిగే ఈ క్రీడా సంగ్రామం కోసం క్రికెట్ ఆడే దేశాలు ఎంతో ఉత్సుకతతో ఎదురుచూస్తుంటాయన్న విషయం తెలిసిందే.అయితే, ఈ మహా ఈవెంట్‌లో టాప్-10 దేశాలకు మాత్రమే పాల్గొనే అవకాశం ఉంటుంది. ఇక ఈ ఏడాది అక్టోబర్ 5న ప్రారంభమయ్యే వన్డే వరల్డ్ కప్ కోసం ఇప్పటికే పది జట్లు రెడీ అయ్యాయి.ఆతిథ్య టీమిండియాతో పాటు పాకిస్తాన్, అఫ్గనిస్తాన్, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇంగ్లండ్, సౌతాఫ్రికా నేరుగా ఈ మెగా ఈవెంట్‌కు అర్హత సాధించగా.. క్వాలిఫయర్స్‌లో నెగ్గిన శ్రీలంక, నెదర్లాండ్స్ ఈ జట్లతో చేరనున్నాయి. ఇంకో మూడు నెలల్లో ప్రారంభం కానున్న ఈ క్రికెట్ సమరం కోసం ఆయా జట్లు తమ బలాబలాను బేరీజు వేసుకుని ట్రోఫీని గెలిచే జట్టును రెడీ చేసే పనిలో పడ్డాయి.ఇక స్వదేశంలో వరల్డ్‌కప్ జరగడం అనేది భారత్‌కు కొంత కలిసొచ్చే అంశం. అయినప్పటికీ జట్టు కూర్పులో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించిన భారీ మూల్యం చెలించుకోవాల్సి ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకే ఈ బిగ్ టోర్నీలో జట్టు కూర్పు అనేది కీలకం.కొంతమంది భారత ఆటగాళ్లు ఫిట్‌నెస్ సమస్యతో నెలల తరబడి జట్టుకు దూరమయ్యారు. ఇలాంటి సమయంలో కీలక ఆటగాళ్లను సమన్వయపరుస్తూ మంచి జట్టును ఎంపిక చేయడం అనేది కత్తిమీదసాము లాంటిది. టీమిండియాకు బలాబలాలతో పాటు సమస్యలు కూడా ఉన్నాయి.టీమిండియాకు భారీ బ్యాటింగ్ లైనప్‌తో పాటు నాణ్యమైన బౌలర్లు ఉండడం అనేది కలిసొచ్చే అంశం. అందులోనూ స్వదేశంలో టోర్నీ జరుగుతుండడంతో మన బ్యాటర్లు, బౌలర్లు రెచ్చిపోవడం ఖాయం. కెప్టెన్ రోహిత్ శర్మ, కింగ్ కోహ్లీ, సూర్య కుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్, యశస్వి జైశ్వాల్ లాంటి బ్యాటర్లు మన జట్టుకు ప్రధాన బలం.

# డబ్ల్యూటీసీ ఫైనల్‌లో ఆడకపోవడంపై అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు!



వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టులో రవిచంద్రన్ అశ్విన్ తన బౌలింగ్‌తో అదరగొట్టాడు. కెరీర్‌లో 33వ సారి ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు.దీంతో విండీస్ 150 పరుగులకే కుప్పకూలడంలో కీలక పాత్ర పోషించాడు. నెల రోజుల కిందట ఆసీస్‌తో జరిగిన ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆడే అవకాశం అశ్విన్‌కు రాలేదు. అప్పుడే ఆ అంశంపై అశ్విన్ స్పందించాడు. తాజాగా మరోసారి మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు."నేను ఇప్పటికే డబ్ల్యూటీసీ ఫైనల్ గురించి స్పందించాను. కీలకమైన మ్యాచ్‌కు పక్కన కూర్చోవడం ఎలాంటి క్రికెటర్‌కైనా కష్టంగానే ఉంటుంది. అయితే, ఇతరులకు నాకు మధ్య ఓ తేడా ఉంది. నేను డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లకపోవడం, ఆటగాళ్లకు దూరంగా ఉండటం వంటివి చేయలేదు. మేం డబ్ల్యూటీసీ ఫైనల్ కోసం ఇంగ్లాండ్‌కు వెళ్లినప్పుడు మానసికంగానూ సిద్ధమై ఉన్నా. ఫిట్‌నెస్‌పరంగానూ ప్రిపేర్డ్‌గా ఉన్నా. మ్యాచ్‌లో ఎలా ఆడాలి.. ఎలా బౌలింగ్ చేయాలనేదాని గురించి ఆలోచించా. ఇదే సమయంలో మ్యాచ్‌లో నేను ఆడలేకపోతే అన్నదానికీ సిద్ధమయ్యా. టీమ్ఇండియా కోసం సర్వశక్తులూ వడ్డేందుకు ఎప్పుడూ రెడీ ఉంటా. సహచరులతో కలిసి ఆడేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను. కాబట్టే ఆ విషయాన్ని అప్పుడే వదిలేశా'' అని అశ్విన్ వివరించాడు.డొమినికా పిచ్ నుంచి బౌలింగ్‌కు పూర్తి సహకారం అందిందని అశ్విన్ తెలిపాడు. "వికెట్ నుంచి కొంత బౌన్స్ కలిసొచ్చింది. పెవిలియన్ ఎండ్ నుంచైతే బౌలర్లకు సహకారం లభించింది. తొలి సెషన్ లోనే వేం బాగా వినియోగించుకున్నాం. తొలుత కాస్త తేమగా అనిపించినప్పటికీ స్పిన్‌కు అనుకూలంగా మారింది" అని చెప్పాడు.

# గిల్ గురించి మూడేళ్ల కిందటే చెప్పా.. ఇప్పుడదే జరిగింది: ఆకాశ్ చోప్రా




వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టులో మొదటి ఇన్నింగ్స్‌లో భారత యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ ఓపెనర్‌గా రాలేదు. టెస్టుల్లోకి అరంగేట్రం చేసిన యశస్వి జైస్వాల్‌తో కెప్టెన్ రోహిత్ శర్మ ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు.మ్యాచ్ ప్రారంభానికి ముందే ఓపెనర్‌గా యశస్వి జైస్వాల్ వస్తాడని కెప్టెన్ రోహిత్ వెల్లడించాడు. గిల్ స్వయంగా తాను మూడో స్థానంలో ఆడతానని మేనేజ్‌మెంట్ దృష్టికి తీసుకొచ్చాడని చెప్పాడు. ఇదే విషయంపై భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా స్పందించాడు. బ్యాటింగ్ ఆర్డర్ మార్పు చేయాలని బ్యాటర్ కోరడం భారత క్రికెట్‌లో అసాధారణ విషయమని పేర్కొన్నాడు."మూడో స్థానంలో ఆడతానని టీమ్ మేనేజ్‌మెంట్‌కు శుభ్‌మన్ గిల్ కోరినట్లు రోహిత్ చెప్పాడు. ఈ ప్రకటన ఆసక్తికరంగా అనిపించింది. భారత క్రికెట్‌లో ఇలాంటివి సాధారణంగా జరగవు. తమకు ఆ స్థానంలో ఆడాలని ఉందని మేనేజ్‌మెంట్‌కు ఆటగాడు చెప్పడం ఇది వరకు చూడలేదు. ఇలాంటి విజ్ఞప్తులు చేయడంగానీ, అలాంటి అవకాశం ఇవ్వడం గానీ జరిగిన సందర్భాలు లేవు. అయితే ఈసారి యువ ఆటగాడు యశస్వి జైస్వాల్ ఓపెనర్‌గా రావడం మంచి విషయం. అతడికి కూడా శుభారంభమే దక్కింది.ఇక మూడో స్థానంలో గిల్ ఆడితే భవిష్యత్తులో భారత క్రికెట్‌కు ప్రయోజనకరంగా మారుతుంది. టెస్టు క్రికెట్‌లో ఓపెనింగ్ పాత్ర చాలా క్లిష్టమైంది. మూడో నంబర్‌లో ఆడటం కూడా సవాల్‌తో కూడుకున్నదే. అలాగే నాలుగో స్థానం కూడా కీలకమే. అక్కడ నాణ్యమైన బ్యాటర్ ఉండాల్సిందే. గిల్‌ను మూడో స్థానంలో ఆడించడం నాకేమీ ఆశ్చర్యం కలిగించలేదు. ఇదే విషయాన్ని 2020లోనే నేను చెప్పా. తప్పకుండా గిల్ భారత్‌కు సుదీర్ఘకాలం ఆడతాడు. మిడిలార్డర్‌లో మనం చూడొచ్చని అప్పుడే ట్వీట్ చేశా. ఇప్పుడు గిల్ కూడా ఇదే కోరుకున్నాడు" అని చోప్రా తెలిపాడు.విండీస్‌తో తొలి టెస్టులో విండీస్ మొదటి ఇన్నింగ్స్‌లో 150 పరుగులకే ఆలౌటైంది. తొలి రోజు ఆట ముగిసేసమయానికి భారత్ మొదటి ఇన్నింగ్స్‌లో 80/0తో కొనసాగుతోంది. ఇంకా 70 పరుగులు మాత్రమే వెనుకబడి ఉంది. క్రీజ్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ (30×), యశస్వి జైస్వాల్ (40×) ఉన్నారు.

# తొలి వన్డే ఇంగ్లండ్‌దే.. 2 వికెట్ల తేడాతో ఆసీస్‌పై విజయం

మల్టీ ఫార్మట్ మహిళల యాషెస్ సిరీస్‌లో ఆతిథ్య ఇంగ్లండ్ పైచేయి సాధిస్తుంది. ఈ సిరీస్‌లో ఏకైక టెస్ట్ మ్యాచ్ ఓడిపోయిన ఇంగ్లండ్.. ఆతర్వాత పుంజుకుని 2-1 తేడాతో టీ20 సిరీస్‌ను కైవసం చేసుకుంది.ప్రస్తుతం ఆ జట్టు



3 వన్డేల సిరీస్‌లో తొలి వన్డే నెగ్గి 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.తొలి వన్డేలో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్.. బెత్ మూనీ (81 నాటౌట్), ఎల్లీస్ పెర్రీ (41), ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (34), జొనాస్సెన్ (30) రాణించడంతో నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 263 పరుగులు చేసింది. ఇంగ్లండ్ బౌలర్లలో లారెన్ బెల్, నాట్ సీవర్ బ్రంట్ చెరో 2 వికెట్లు.. కేట్ క్రాస్, ఎక్లెస్టోన్, సారా గ్లెన్, అలైస్ క్యాప్సీ తలో వికెట్ పడగొట్టారు.అనంతరం 264 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లండ్.. హీథర్ నైట్ (75 నాటౌట్), ట్యామీ బేమౌంట్ (47), అలైస్ క్యాప్సీ (40), నాట్ సీవర్ బ్రంట్ (31) రాణించడంతో 48.1 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. ఆసీస్ బౌలర్లలో ఆష్లే గార్డ్‌నర్ 3, జార్జియా వేర్హమ్ 2, ఎల్లిస్ పెర్రీ, మెగాన్ షట్, జెస్ జొనాస్సెన్ తలో వికెట్ దక్కించుకున్నారు. ఇరు జట్ల మధ్య రెండో వన్డే జులై 16న జరుగనుంది.ఈ మ్యాచ్‌లో 264 పరుగుల లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించిన ఇంగ్లండ్.. లక్ష్య ఛేదనలో తమ రికార్డును మెరుగుపర్చుకుంది. గతంలో ఇంగ్లండ్ అత్యధిక లక్ష్యఛేదన రికార్డు 245/7గా ఉండింది. 2021లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఈ రికార్డు సాధించింది. యాషెస్ తొలి వన్డే ద్వారా ఇంగ్లండ్ వన్డేల్లో తొలిసారి 250 పరుగులకు పైబడిన లక్ష్యాన్ని ఛేదించింది.




## కలర్ ఫుల్ 'దేవర' బ్యూటీ కన్నుల విందు



అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలిగా 2018 సంవత్సరంలో ధడక్ సినిమా తో బాలీవుడ్ లో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ జాన్వీ కపూర్. మొదటి సినిమా కమర్షియల్ గా సక్సెస్ అవ్వలేదు.కానీ నటిగా జాన్వీ కపూర్ కి మంచి భవిష్యత్తు ఉంటుంది అన్నట్లుగా నమ్మకంను కలిగించింది. ఆ తర్వాత సినిమాలు కూడా జాన్వీ కపూర్ కి సక్సెస్ ని తెచ్చి పెట్టలేదు.జాన్వీ కపూర్ ఇప్పటికే పలు సినిమాలు ఇంకా సిరీస్ ల్లో నటించింది. కానీ ఏ ఒక్కటి కూడా ఆహా.. సూపర్ హిట్ అన్నట్లుగా హిట్ అవ్వలేదు. అయినా కూడా స్టార్ కిడ్ అవ్వడంతో పాటు సోషల్ మీడియాలో ఈమె షేర్ చేస్తున్న హాట్ ఫోటోలు... బోల్డ్ ఫోటోల కారణంగా మంచి స్టార్ డమ్ దక్కింది. అందుకే హీరోయిన్ గా ఈమెకు ఆఫర్లు వస్తూనే ఉన్నాయి.హాట్ ఫోటోలతో పాపులారిటీని సొంతం చేసుకున్న జాన్వీ కపూర్ మరో ఫోటో షూట్ తో అలరించింది. తాజాగా ఈ అమ్మడు ఇలా కలర్ ఫుల్ డ్రెస్ తో కన్నుల విందు చేసింది. ఈసారి స్కిన్ షో చేయకున్నా కూడా టాప్ స్లీవ్ లెస్ కారణంగా చాలా హాట్ గా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.అప్పుడప్పుడు ఇలాంటి ఫోటోలతో కూడా ఈ అమ్మడు అభిమానులను నెటిజన్స్ ను సర్ ప్రైజ్ చేస్తూ ఉంటుంది. ప్రస్తుతం ఈమె తెలుగు లో ఎన్టీఆర్ కు జోడీగా దేవర సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. సౌత్ లో ఎంట్రీ ఇవ్వబోతున్న జాన్వీ కపూర్ మొదటి కమర్షియల్ సక్సెస్ ను దక్కించుకోబోతుందనే నమ్మకం ఆమె అభిమానుల్లో కనిపిస్తోంది.

## నాని నెక్ట్స్ లెవెల్ ప్లానింగ్..!

న్యాచురల్ స్టార్ నాని దసరా తో సూపర్ హిట్ అందుకున్నాడు. నూతన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నాని నటించిన దసరా సినిమా నానిని ప్రేక్షకులకు కొత్తగా పరిచయం చేసింది. ఎప్పుడు పక్కింటి కుర్రాడి పాత్రలో కనిపించే నాని దసరా లో ధరణి పాత్రలో బ్లాస్టింగ్ పర్ఫార్మెన్స్ ఇచ్చాడు. ధరణి పాత్రకు పూర్తి స్థాయిలో న్యాయం చేసిన నాని తను ఎలాంటి పాత్ర అయినా చేయగలను అని ప్రూవ్ చేసుకున్నాడు.అంతేకాదు కెరీర్ మొదటి నుంచి నాని కొత్త దర్శకులకు అవకాశం ఇస్తూ వస్తున్నాడు. హీరోగా తను కూడా ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చాడు కాబట్టి అలా చేస్తున్నాడని అనుకున్నా న్యాచురల్ స్టార్ గా స్టార్ క్రేజ్ తెచ్చుకున్నాక కూడా రిస్క్ ఎందుకు అనుకోకుండా నాని కొత్త దర్శకులతో సినిమాలు చేస్తూ వారిని ఎంకరేజ్ చేస్తున్నాడు. సినిమాల కోసం ప్రయత్నించే వారిలో కొత్త కథలు ఉంటాయని తెలుసుకున్న నాని అలాంటి వారికి అవకాశం ఇచ్చి కెరీర్ ని సక్సెస్ ట్రాక్ లో నడిపించుకున్నాడు.న్యాచురల్ స్టార్ గా క్రేజ్ తెచ్చుకున్నాక కూడా నాని ఈ పంథా కొనసాగిస్తూనే ఉన్నాడు. ప్రస్తుతం నాని మరో నూతన దర్శకుడు శౌర్యువ్ ని ఇంట్రడ్యూస్ చేస్తున్నాడు. వైరా క్రియేషన్స్ బ్యానర్ లో నాని 30వ సినిమాగా వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామాగా రాబోతుందని తెలుస్తుంది. ఈ సినిమా విషయంలో కూడా నాని టార్గెట్ అసలు మిస్ అవదని చిత్ర యూనిట్ చెప్పుకుంటున్నారు.స్టార్ రేంజ్ వచ్చాక కొత్త వాళ్లతో సినిమా అంటే కెరీర్ రిస్క్ లో పడే అవకాశం ఉంటుంది కానీ అయినా సరే అలాంటి వారికే ఛాన్స్ లు ఇస్తూ ప్రయత్నాలు చేస్తున్న నానికి ఆ సినిమా సక్సెస్ లే అతన్ని స్టార్ గా నిలబెట్టాయని చెప్పొచ్చు. దసరా తర్వాత నాని చేస్తున్న సినిమా ఫాదర్ అండ్ డాటర్ సెంటిమెంట్ సినిమాగా వస్తుందని తెలుస్తుంది.ఈ సినిమాలో మృణాల్ తో పాటుగా శృతి హాసన్ కూడా ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తుందని తెలుస్తుంది. సినిమాను డిసెంబర్ 23న క్రిస్మస్ కానుకగా రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నారు మేకర్స్. నాని 30వ సినిమా తర్వాత తమిళ దర్శకుడు సిబి చక్రవర్తితో సినిమా ప్లానింగ్ లో ఉన్నట్టు తెలుస్తుంది. తెలుగుతో పాటుగా సౌత్ భాషల్లో తన మార్కెట్ పెంచుకోవాలనే ప్రయత్నంలో నాని కొత్త కాంబినేషన్స్ సెట్ చేసే ఆలోచనలో ఉన్నాడని తెలుస్తుంది. దీనితో పాటుగా వివేక్ ఆత్రేయ డైరెక్షన్ లో కూడా నాని సినిమా ఉంటుందని టాక్.



## క్రేజీ మూవీ కోసం ఇద్దరు క్రేజీ స్టార్స్ వాయిస్



తమిళ యంగ్ స్టార్ శివ కార్తికేయన్ హీరోగా రూపొందిన మావీరన్ సినిమా జులై 14వ తారీకున ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఇటీవలే విడుదల అయిన ట్రైలర్ కి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చిన నేపథ్యంలో సినిమా కచ్చితంగా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుందనే నమ్మకంను ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు.శివ కార్తికేయన్ కి తమిళ్ లోనే కాకుండా టాలీవుడ్ లో కూడా మంచి ఫాలోయింగ్ ఉంది. తెలుగు ప్రేక్షకుల్లో చాలా మంది శివ కార్తికేయన్ సినిమాలను ఫాలో అవుతున్నారు. తెలుగు లో ప్రిన్స్ సినిమా తో శివ కార్తికేయన్ తన అదృష్టాన్ని పరీక్షించుకున్నాడు. కానీ ఆ సినిమా నిరాశ పర్చింది. ఆ సినిమా నిరాశ పర్చినా కూడా తదుపరి సినిమాలకు మంచి బజ్ క్రియేట్ అయ్యింది.శాంతి టాకీస్ బ్యానర్ లో రూపొంది తమిళ్.. తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతున్న మావీరన్ సినిమా కి ప్రముఖ స్టార్స్ తో వాయిస్ ఓవర్ ఇప్పించినట్లుగా హీరో శివ కార్తికేయన్ పేర్కొన్నాడు. మావీరన్ తమిళ వర్షన్ కి విలక్షణ నటుడు క్రేజీ స్టార్ విజయ్ సేతుపతి వాయిస్ ఓవర్ ఇవ్వడం జరిగిందట.ఇక తెలుగు వర్షన్ కి గాను మాస్ మహారాజ రవితేజ వాయిస్ ఓవర్ ఇవ్వడం జరిగింది. రవితేజ ఇంకా విజయ్ సేతుపతికి సోషల్ మీడియా ద్వారా శివ కార్తికేయన్ కృతజ్ఞతలు తెలియజేశాడు. వారిద్దరి వాయిస్ తో అక్కడ ఇక్కడ కచ్చితంగా సినిమా కు పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యింది.తమిళ్ లో సాధారణంగానే మంచి బజ్ ఉంటుంది... తెలుగు లో మాత్రం రవితేజ వాయిస్ ఓవర్ వల్ల మంచి బజ్ క్రియేట్ అవుతుంది అనడంలో సందేహం లేదు. ఈ సినిమా లో సరిత.. మిస్కిన్.. అదితి శంకర్.. యోగి బాబు ముఖ్య పాత్రల్లో కనిపించబోతున్నారు. శంకర్ కూతురు అయిన అదితి శంకర్ ఈ సినిమాలో హీరోయిన్ గా నటించడం వల్ల తమిళనాట ఆసక్తి నెలకొంది.హీరో శివ కార్తికేయన్ ఈ సినిమా లో రెండు విభిన్నమైన షేడ్స్ లో కనిపించబోతున్నాడు. ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచిన నేపథ్యంలో ఎప్పుడెప్పుడు సినిమా వస్తుందా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు క్రేజీ స్టార్స్ వాయిస్ ఓవర్ వల్ల సినిమా కి మరింత క్రేజ్ పెరిగినట్లయింది.

## శివ కార్తికేయన్ అన్న సర్ ప్రైజ్ ఇదేనా..?




యాంకర్ గా కెరీర్ మొదలు పెట్టి చిన్న చిన్న పాత్రలు వేసి ఆ తర్వాత హీరోగా మారాడు తమిళ నటుడు శివ కార్తికేయన్. కోలీవుడ్ లో డిఫరెంట్ కథలతో యూత్ ఆడియన్స్ ని అలరిస్తున్న అతను అక్కడ స్టార్ క్రేజ్ తెచ్చుకున్నాడు. అక్కడే కాదు శివ కార్తికేయన్ కు తెలుగులో కూడా మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. తన ప్రతి సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తూ ఇక్కడ కూడా ఫ్యాన్స్ ని ఏర్పర్చుకున్నాడు శివ కార్తికేయన్. రెమో వరుణ్ డాక్టర్ కాలేజ్ డాన్ సినిమాలతో తెలుగులో కూడా సూపర్ సక్సెస్ అందుకున్నాడు శివ కార్తికేయన్.జాతిరత్నాలు అనుదీప్ తో ప్రిన్స్ సినిమా చేసిన శివ కార్తికేయన్ ఆ సినిమా మాత్రం సక్సెస్ అందుకోలేకపోయాడు. ఇదిలా ఉంటే లేటెస్ట్ గా మహావీరుడు సినిమాతో మరోసారి తన లక్ టెస్ట్ చేసుకోవాలని చూస్తున్నాడు శివ కార్తికేయన్. అశ్విన్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమా మరో రెడు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.శివ కార్తికేయన్ మహా వీరుడులో మరో స్పెషల్ సర్ ప్రైజ్ ఉంది. అదే ఈ సినిమాకు మన మాస్ మహారాజ్ వాయిస్ ఓవర్ ఇవ్వడమే.. రీసెంట్ గా మహ వీరుడు ఈవెంట్ లో శివ కార్తికేయన్ ఈ సినిమాలో మరో స్పెషల్ థింగ్ ఉందని అదేంటి అన్నది మరో రెండు రోజుల్లో చిత్ర యూనిట్ అనౌన్స్ చేస్తుందని అన్నారు.సో ఆరోజు శివ కార్తికేయన్ ఇచ్చిన హింట్ రవితేజ వాయిస్ ఓవర్ గురించేనా అని ఆడియన్స్ అనుకుంటున్నారు. ఇక రవితేజ వాయిస్ ఓవర్ ఇస్తే సినిమా సూపర్ హిట్ అన్నట్టే లెక్క. ఇదివరకు రవితేజ సునీల్ హీరోగా నటించిన మర్యాద రామన్న సినిమాలో సైకిల్ కి వాయిస్ ఇచ్చాడు. ఆ సినిమా సూపర్ హిట్ అయ్యింది.నాని నిర్మించిన అ! సినిమాలో కూడా ఒక మొక్కకి వాయిస్ ఓవర్ ఇచ్చాడు రవితేజ. ఆ సినిమా కూడా సక్సెస్ అందుకుంది. ఇక ఇప్పుడు శివ కార్తికేయన్ సినిమాకు కూడా వాయిస్ ఓవర్ అందించాడు. తప్పకుండా రవితేజ వాయిస్ ఓవర్ సినిమాకు ప్లస్ అవుతుందని చెప్పొచ్చు.శివ కార్తికేయన్ మహావీరుడు ఫాంటసీ కథతో వస్తుంది. శివ కార్తికేయన్ సరసన అదితి శంకర్ హీరోయిన్ గా నటించిన ఈ సినిమా ఆడియన్స్ కు ఒక డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుందని అంటున్నారు. జూలై 14న శివ కార్తికేయన్ మహా వీరుడుతో పాటుగా ఆనంద్ దేవరకొండ బేబీ మామన్నన్ తెలుగు డబ్బింగ్ వర్షన్ నాయకుడు రిలీజ్ అవుతున్నాయి. ఈ సినిమాల్లో ఏది సక్సెస్ అందుకుంటుందో చూడాలి.

## బ్లాక్ శారీలో క్లీన్ బౌల్డ్ చేస్తోన్న శ్రీముఖి

తెలుగు లో స్టార్ యాంకర్ గా తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్న అందాల భామ శ్రీముఖి. యాక్టర్ గా టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి హీరోయిన్ గా రెండు మూడు సినిమాలు చేసిన ఈ అమ్మడు తరువాత యాంకర్ గా టర్న్ తీసుకొని బుల్లితెర పై అడుగుపెట్టింది. పటాస్ షోతో విపరీతమైన పాపులారిటీ సొంతం చేసుకుంది. ఆపై సోలో యాంకర్ గా గేమ్ అండ్ ఎంటర్టైన్మెంట్ రియాలిటీ షోలు చేస్తూ టాప్ లోకి వచ్చేసింది.బుల్లితెర పై ఫిమేల్ యాంకర్స్ అంటే ముందుగా వినిపించే పేరు శ్రీముఖి. ఆమెకి పోటీ ఇచ్చేవారే లేరు. కొంతమంది యాంకర్స్ గా రాణిస్తున్న శ్రీముఖి రేంజ్ ని ఇంకా అందుకోలేకపోతున్నారు. గ్లామర్ విషయం లో కూడా ఈ బ్యూటీ తో బుల్లితెర పై పోటీపడేవారే లేరని చెప్పాలి. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు ఎప్పటికప్పుడు తన గ్లామర్ ఫోటోల ని షేర్ చేస్తూ ఉంటారు.ఇక శ్రీముఖి ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసే ఫోటోల కి లక్షల్లో లైక్స్ వస్తూ ఉంటాయి. రెగ్యులర్ గా హాట్ ఫోటోషూట్ లతో ఈ అమ్మడు ఫ్యాన్స్ కి కావాల్సినంత నేత్రానందం అందిస్తోంది. కొద్ది రోజుల క్రితం థాయ్ లాండ్ వెళ్లి అక్కడ సముద్రం మధ్యలో గ్లామర్ షో చేసిన ఫోటోలు తెగ వైరల్ అయ్యాయి.అయితే సారి ట్రెడిషనల్ లుక్ లోకి మారిపోయి శారీ లో కుర్రకారు మనసులని కొల్లగొడుతోంది. ఈ ఫోటోలు ఇప్పుడు ట్రెండ్ అవుతున్నాయి. బ్లాక్ శారీలో నడుము అందాలు చీర అంచులోంచి చూపిస్తోంది. నాభిసోయగాలతో ఆమె ఒంపుసోంపులు చెమటలు పట్టించే విధంగా ఉన్నాయని చెప్పొచ్చు. ఈ స్థాయిలో టెంప్ట్ చేస్తూ ఉంటే కుర్రాళ్ళని నిద్ర కరువైపోతోందనే మాట వినిపిస్తోంది.



## 'గాంఢీవధారి' ప్రీ టీజర్.. వరుణ్ తేజ్ హై వోల్టేజ్ డోస్

కెరీర్ ప్రారంభం నుంచి భిన్న కథల ను ఎంచుకుంటూ.. తన నటనతో మంచి నటుడి గా గుర్తింపు తెచ్చుకున్నారు మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్. గతేడాది కామెడీ ఎంటర్టైనర్ మూవీ 'ఎఫ్ 3'తో హిట్ అందుకున్న వరుణ్.. ఈసారి పవర్ ఫుల్ యాక్షన్ సినిమా తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అదే 'గాంఢీవధారి అర్జున'. ఈ సినిమా ను... టాలీవుడ్ స్టైలిష్ అండ్ యాక్షన్ డైరెక్టర్ గా గుర్తింపు పొందిన ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ టైటిల్ సినిమా పై హైప్ ను క్రియేట్ చేశాయి.తాజాగా మూవీ అదిరిపోయే అప్డేట్ ఇచ్చింది. టీజర్ను త్వరలోనే విడుదల చేయబోతున్నట్లు అఫీషియల్ గా ప్రకటిస్తూ.. ముందస్తుగా ప్రీ టీజర్ ను రిలీజ్ చేసి అంచనాలను పెంచింది. ఈ ప్రచార చిత్రం చూస్తుంటే మేకింగ్ స్టైల్ అంతా హై రేంజ్లోనే ఉంది. హై టెక్నికల్ స్టాండర్డ్స్తో తీర్చిదిద్దార ని అర్థమవుతోంది. ప్రచార చిత్రం లో ప్రారంభంలో ఓ స్టైలిష్ కారు లో యమా వేగంతా దూసుకెళ్తూ కనిపించారు వరుణ్.ఆ తర్వాత కారును ఆపి.. భారీ గన్ ను బయట కు తీసి.. యాక్షన్ సీన్స్ చేశారు. కానీ ఎక్కడా వరుణ్ ఫేస్ ను రివీల్ చేయలేదు. ఈ టీజర్ లోని ప్రతి షాట్ హై లెవెల్ స్టైల్లో అదిరిపోయింది. మొత్తంగా ఈ 41 సెకన్ల ప్రచార చిత్రం ఛేజింగ్ యాక్షన్ సీన్స్తో నిండిపోయింది. ఇక టీజర్ ఎలా ఉండబోతుందా అనే ఆసక్తిని రేపింది.ఇకపోతే ఈ సినిమా ఆగస్టు 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ను దాదాపు గా విదేశా ల్లోనే షూటింగ్ చేశారు. ఫుల్ భారీ యాక్షన్ ఎపిసోడ్ లతో చిత్రీకరిస్తున్నట్లు.. ఇప్పటికే మూవీటీమ్ చెబుతోంది. యాక్షన్ సీక్వెన్స్ కూడా హైలైట్ గా ఉంటాయ ని చెప్పింది. ఇక ఈ సినిమా లో వరుణ్ తేజ్.. పక్కా స్టైలిష్ లుక్ లో కనిపించనున్నారు. ఇప్పటివరకు వరుణ్ తేజ్ నటించిన సినిమాలన్ని కన్నా ఎక్కువ బడ్జెట్ తో రూపొందిస్తున్నారు. ప్రతి యాక్షన్స్ సీన్ ను టెక్నికల్ గా హై స్టాండర్డ్స్తో రూపొందించారు.ఇకపోతే ప్రవీణ్ సత్తారు గతేడాది నాగార్జున హీరో గా 'ది గోస్ట్' సినిమా ను తెరకెక్కించారు. కానీ ఇది అంతగా ఆకట్టుకోలేకపోయింది. మరి ఈ చిత్రంతోనైనా.. ప్రవీణ్ ప్రేక్షకుల ను ఎంత వరకు ఆకట్టుకుంటారో చూడాలి. శ్రీ వెంకటేశ్వర బ్యానర్ పై ప్రముఖ నిర్మాత బి.వి.ఎస్. ప్రసాద్ భారీ బడ్జెట్తో నిర్మిస్తున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ మిక్కి జే మేయర్ స్వరాలు సమకూరుస్తున్నారు.



